* హెచ్చరిక *

★

నా లిఖిత పూర్వకమైన అనుమతి లేనిదే ఈ నాటకమును ప్రదర్శించుటగాని, ఇందులోని పద్యముల, సంభాషణల, మొదలైన వానిని స్క్రీనింగు రికార్డింగు వగైరాలకు వినియోగించుట జరిగినచో తగినచర్య తీసుకొనబడును.

గ్రంథకర్త :
గవ్వా మురహరరెడ్డి.

కృతజ్ఞత

శ్రీయుత కందూరి లక్ష్మీకాంతరావు దేశముఖు, సూర్యాపేట (నైజాం)

బహుమానము రు 116.

క. శ్రీమద్భామాపురంధ్రికి
ఖామందుడ ! స్వాపతేయఋషి, శ్రీ కుంమా
ర్యామాల రక్షివంశోద్భవ
రమణీయస్వాంత, ప్రథిత, లక్ష్మీకాంతా !

మ. నలుకోనల్ బడి ప్రాకినట్టి రుచిరానల్పప్రభాయుక్తశా
ఖల నొప్పారెడు కల్పభూజము భవత్కాంతారమం దుంట, పం
డులె తిన్నన్ కవికోకిలల్ దరిసి మోదముల్ చెమ్మగిల్లంగ, పా
టలచే నీ హృదయంపు వీణియను మీటన్ జొత్తు రిష్టాప్తికై.

ఉ. కోరినయంత నా కవిత కూరిమిబిడ్డను, రంగమందు నే
పారగ నాధిక్య మెనయంగని, కావ్యరసంబు గ్రోలి, నే
గోరక, గట్నముం జదివి గొప్పదనం బిడితయ్యా, నా మదిన్
పారము ముట్టె సంతసము ప్రాజ్ఞమతీ, కృతకృత్యు జేసితో.

గీ. ధన్యతను గంటి నీదు సంమానమందు
ప్రథమసన్మాన మంది, సూరార్లచేత
ధన్యవాదాలు నీకు నే దండిగాను
కబ్బముల సల్ల ప్రోత్సాహకారి నైతి.

గీ. మఱుపుపట్టిన రెడ్డిభూవరుల త్యాగ
శౌర్యసంపత్తి మాతృభాషానురక్తి
నాయురారోగ్యభాగ్యంబు లమర లక్ష్మి
కాంతరాయు గావుతను శ్రీకాంతు డెలమి.

గ్రంథకర్త.

కృతజ్ఞత

శ్రీయుత కోదాటి అప్పారావు దేశముఖు, గణపవరం తా॥ హుజూరునగరం (నైజాం)

బహుమానము రు 125.

క. శ్రీ కోదాటి సువంశా
స్తోకమణీహారమధ్య శోభితహీరా!
శ్రీకర, అప్పారాయా,
గైకొనుమా నాదు హృదయకమలదళంబుల్.

చ. అడుగక మున్న ముంగర ల నాదరభావలతాంతహారముల్
నడిగొని కావ్యకన్యకలజాడల గూరి యలంకృతంబు జే
సెడు రసికాగ్రగణ్యు లిట జెల్లిరటన్నతమోర్తినిగ దెలుం
గెడలను బాపితయ్య మధురేంగితచంద్రికలన్ సుధీమణీ.

ఉ. మొగ్గదనంబునందె పువు ముచ్చటగా దన రంగుబొంగులన్
నిగ్గుల దేలుమాడ్కి కమనీయ భవద్వ్యవహారధీధృతుల్
పగ్గియ జాటుటకు జిరుతప్రాయమునందె, ప్రజాప్రపీడనల్
ప్రగ్గగ మేనెజింగుడయిరక్టరు వైతివి అప్పరాడ్గ్రణీ!

గీ. కూటితోగూడ మ్లేచ్ఛంపుకూత లెనయ
గుటక వేయుట కలవాటుగొన్న నీను
మాతృభాషాసుమంబుల మార్దవంబు
నాకళించి వెట్టులయ్యా? వయస్య.

గీ. తెలుగుపలుకులరాణి మదిం దొలంగు
కావ్యరసవాహినీతరంగముల నూగు
ప్రథిత శ్రీ అప్పారాయ! నిన్ ప్రభువరుండ
నాయు యారోగ్యసంపద లమర మనుచు.

గ్రంథకర్త.

సమర్పణ



సీ. సంగీతసుందరీసదనంపు పూజారి
పరమేశ్వరుని సదోపాసకుండు
వైద్యవిద్యాధని హృద్యమ్ము నగు తెల్గు
కైత నేలినయట్టి కైసరుండు
అశ్వవిద్యావని నారి జేరిన జోదు
చిత్రలేఖనకళామిత్రవరుడు
ధర్మశాస్త్రంబుల మర్మంబులకు రావు
ఈవికి నిరతమైన యిద్ధమతుడు

గీ. నైన స్వర్గీయపిచ్చి రెడ్డ్యాఖ్యజనక
చరణసేవకు మద్భావసరసిజముల
కావ్య "కల్యాణి"గా గూర్చి కానుకిచ్చి
ధన్యతను గంటిని పితౄణతాప మణగ.

గ్రంథకర్త.



పాత్రలు

— పురుషులు —

1. ప్రమోదకుమారుడు - కథానాయకుడు
1. శ్రీవల్లభుడు - ప్రమోదకుమారుని యన్న [జమీందారు]
3. అవధాని - మాయస్వామి
4. శర్మ - స్వామిశిష్యుడు
5. శాస్త్రి - ,,
6. డాక్టర్
7. ప్రాసిక్యూటర్
8. జడ్జి
9. భిక్షకుడు
10. మాధవుడు - కల్యాణితమ్ముడు
11. రామన్న - కల్యాణితండ్రి
12. బుర్రకథకుడు - ఇద్దరు వంతకాళ్ళు
13. జవాను

— స్త్రీలు —

1. కల్యాణి - కథానాయిక [హరిజనకన్య]
2. కాంతం - జమీందారు భార్య

ఓమ్

దైవస్తుతి

శ్రీ కైవల్య పదాధినాథుని పద శ్రేణిన్ దలన్ దాల్చెదన్
వీనిన్ నేనొనరింపబూనిన కృతిన్ విద్యావనిన్ మెచ్చఁగా
నాకున్ భావతరంగ సంభృతవచోనైపుణ్యమున్, బుద్ధియుం
దేకాగ్రంబును, లేఖనీ స్థిరతయున్ నీయంగ సౌశీల్వినే.

కల్యాణి



ప్రథమాంకము

(మొదటిరంగం—వీధి)

బుర్రకథ చెప్పుచుండగా ప్రమోద్ కుమారుడు ప్రవేశించును. కొంతమంది కూర్చొని యుందురు — ఒకడు కథచెప్పువాడు, ఇద్దరు ప్రక్కపాటకులు.

1 అన్నలార! మీ అంటను మాటల కర్థముచెప్పండి!
సున్నితంపు మీ బుద్ధిబలముతో శోధనచేయండి!
అంటరాని తనమంటె మీలో ఆత్మదోషమండి!
కొంచెపు మాటలు పల్కబోకుడి కోపమువద్దండి!
ఆదిలోన మనమందర మొకటేయని గ్రహియించండి
మాదిగ మాలలు మనతో బుట్టిన మానవ జాతండి!
మనము పెట్టిన మిథ్యపేర్లని మదిలో దెలియండి!
కనము వినము యేదేశమందు నీ కడజాతులనండి!
మతాధికారులు మధ్యకాలమున నుతివీడారండి!
యతీశ్వరులమని రాజుల ప్రజలను హడలించారండి!

అచ్చెర సుకాల కాశలుపుట్టి
చచ్చుబీదలను నిచ్చెనకట్టి
స్వర్గ సౌధముల పాదము లెట్టి
వర్గ బేధముల పాశములొడ్డి
తోడిసోదరుల దోసములెంచి
కూడు లేని యా కూతము నెంచి
తావలముగ తమ దాసుల జేసిరి
భావ నైచ్యమును ప్రసాదించిరి
తన్నిబైటికి తఱిమివేసిరి
అన్నిట తామే అధికులమనిరి
పగటిదివిటీపల్లకి మేనా ప్రభ వెలిగారండి
ధగధగ వెలిగెను కర్ణకుండలాల్ దబ్బరకాదండి
భుగభుగ పెదవుల ధర్మసూత్రముల్ పొంగిపొరలెనండి
నిగమంబులు తమసొత్తేయంచును నింగికెక్కిరండి
బుఱ్ఱకథయని వెఱ్ఱిగ దలపక బుద్ధినినిల్పండీ
మొఱ్ఱో మొఱ్ఱోయను మాదిగమాలల మొరాలకించండి!

... భళి! భళీ! ...

2 ఏకచ్ఛత్రముగ భారతసంఘము నేలాగోరన్నా!
పాకమైన పెన్నాపాలన్నీ పంచించారన్నా!
పచ్చిగడ్డిని ఖండించారీ పరమభక్తులన్నా
నిచ్చలు పూజపురాణాల్ వీరి నిత్యకృత్యమన్నా
పాలవెల్లిలో హాలాహలము ప్రవహించిందన్నా
ఏలినవారీవిధముగ ప్రభలను వెలిగించారన్నా
హరిజనులంటె అంటనివారట
పురము బైటి కాపురమువారట
వీధిలోనికిరా వీలు లేదట
బాధలన్ని వీరి పాలేనంట
బావులుముట్టుట పాపంబంట
కాపుకాపుమను కాకులకంటె
నీచమంట బల్ దోసమంటహా!

కూకటివేళ్లను పీకినారిదే గూడుపుఠానన్నా
పీకలునొక్కి వచ్చిరక్తము పీల్చారోరన్నా
దండిభోగముల దావానలమున దహియించారన్నా
పిండిచేసి పూర్వ్వపుండ్రము దిద్దిబేవురించిరన్నా!

దండివాడు వృద్ధంశులువీరా
లుంఠుపూళ్లలోనుండరాదట
సర్వజీవులను సమతను బ్రోచే
సర్వవ్యాపకుని సదనముపెట్టి
గంటకొట్టిరి గణాగణమని జట
గానముజేసిరి ఝుణంఝుణఝుణఝుణ
ఎలుకలు పిల్లులు యెంతోయింతగ
కలకలమని కైంకర్యముచేసే
హరినిజూచుటే యపరాధంబని
హరిజనులనుబల్ హడలెత్తించిరి

నీచసోకి శ్రేష్ఠీఫియని చన్నీళ్ళదేరిరన్నా
వాడకెళ్లితే ధూథూ యని చీవాట్లుపెట్టిరన్నా
పశులకు స్వాగతమిచ్చి పెద్ద తుపాను లేపిరన్నా
భరతమాతను బాధలపెట్టి పట్టిచ్చారన్నా
బుజ్జకథయని... ... భళి·భళీ

3 పండువంటి హిందూఖండాన్ని ఖండఖండాలుగా జీల్చిచెండారోయ్
క్రైస్తవులువీరుపోట్లాడి ఒకదండివాని పాజ్లేశారోయ్
మారుమనుమా సేవగిస్తారు భోగమాళ్ళపంచబడిచస్తారోయ్
వారివీరితోడింటారు మనవాళ్ళుచూస్తేతప్పంటారోయ్
కల్లంపై గుర్రుమంటారు ఘాటుఘాటుసారాగంటకొట్టారోయ్
చుల్లుగుడ్డపూజచేస్తారు మనతల్లిఖాది సీసడిస్తారోయ్

నేలకున్నట వీరివంతిట
నేలదాచుట వారివంతట
కాయకష్టము వీరివంతట
కాలుచాచుట వారివంతట

బుద్దెకుగంజి వీరివంతట
భూరిభోజ్యములు వారివంతట
పొట్టలుమాడుట వీరివంతట
బొజ్జలుఒద్దుట వారివంతట
అయ్యాబాబన వీరివంతట
అరేరే! వెధవన వారి వంతట
మండుటెండలు వీరివంతట
మంచుమేడలు వారివంతట

న్యాయముకాదిది న్యాయముకాదిది నచ్చనిమాటండీ!
న్యాయమూర్తులౌ మనపూర్వుల నామము నిల్పండీ!
పశుపక్ష్యాదుల పరమప్రేమతో పాలించారండీ,
పశువులకంటె నరుడుత్తముడని భావనసేయండి
"గుణాగుణేషువర్తంతే" యని గురుసూత్రంబండి
గుణగుణపారణజేసే గీతాగుణపారంబండి
బ్రహ్మనాయని యింటబెరిగిన ప్రభువీడేనండి
బ్రహ్మజ్ఞానము కలిగినవాడే బ్రాహ్మణుడనుకోండి
ఉచ్చనీచతలు గుణమునుబట్టి యున్నాయనుకోండి
పచ్చని సంపద దానిమూలమున ప్రాప్తించూనండి
ఇహపరాలకు దూరమైతిమీ ఈర్ష్యచేతనండి
మహాత్ములంతటి మార్గదర్శకుడు మనకున్నాడండి
ఖండత్వంబె యఖండయశంబును కాలరాచెనండి
మొండిపట్టుచే భూమండలమున బండలుకాకండి
అందరమొకటను ఐక్యభావమును అమలునపెట్టండి
సుందరమగు స్వేచ్ఛాస్వర్గంబును చూచికొనెదమండి
అయ్యలార మీ యస్పృశ్యతకు అర్థము లేదండి
సున్నితంపు మీ బుద్ధిబలముతో శోధనచెయ్యండి
బుద్ధికథయని వెట్టిగదలపక బుద్ధిని నిల్పండి
మొట్టో మొట్టోయను మాదిగమాలల మొరాలకించండి

...భళి భళీ... (తెరవ్రాలును)

ప్రథమాంకం—రెండవరంగం

(అడవికి షికారుకువచ్చిన శర్మ చిరిగిన సూటుతో ప్రవేశం)

ఉ॥ వైన్యుభవానినిన్ భువనవందిత, త్యాగదయైకవాహినిన్
మానక, నాదు మానసపు మందిరమందున బాదుకొల్పి నే
పానముసేయఁగచ్ఛరణ పంకజవుం మధుధారలన్, నెతల్
స్థానమువీడె, శ్రీల పువ్వుతావులు ఘుమ్మనె నేమ నందికన్.

(Well) వెల్ అదృష్టమంటే నాదే. ఒకరాజాధిరాజైనా తన (life) లో నామాదిరి (enjoy) ఎంజాయ్ చేసియుండడు. మహత్తర పురుషులంటే నాబోటివాళ్లనేఅంటారు' నేనే బి. ఏ., పరీక్షలో దండయాత్ర కొట్టకుండావుంటే ఏముప్పై రూపాయిల ఉద్యోగంలోనో నీల్గాల్సి వచ్చేది. కుశాగ్రబుద్ధులను కుమ్మరిపురుగులకు పోల్చారు మహాత్ములు. అందుకేమనం అన్నీ అనుభవిస్తూకూడ యీపాప ప్రపంచాన్నంట కుండావున్నాం. నవ్వులుగాను సర్టెన్లీ (certainly) నాకు నేనేసాటి.

చ॥ చదివెడు కాలమందు గురుసత్తము గుండెలలోన నాడితిన్
సదనమునందు పిన్నలను సాఁకిన పెద్దలఁ గాలరాచితిన్
మెదలితి శాత్రకాంగ్రడ గుమి మేటిగ, బ్రాందికి దిట్టబంటనై
బెదరదు నామనంబు, భువిఁ బెద్దలకేనియు బ్రహ్మకేనియున్

(కొంతపచారుచేసి) (Damit) డేమిట్ (Drink) డ్రింకుపోయిన మా ఆషాఢభూతిగాడింతవరకు రానందువల్ల నాగుండెలు నక్షత్రాల గుణిస్తున్నవి. వీడుగూడ (to some extent) టు సం ఎక్స్టెంటు నా ధోరణిలోపడ్డాడు. (Infer) ఇంటర్ లో పట్టికొట్టడమే అతనికి మహా దృష్టంపట్టి నాబోటి హేమాహేమీల సహవాసం లభించింది. (ఆగి) నిజంచెప్పాల్సివస్తే, నాకంటె (Senior most hard) సీనియర్ మోష్టు హార్యం: మా అవధానివల్ల, మా ఇద్దరికి చెరొకస్వర్గం లభించినట్టయింది. (ప్రక్కకుచూచి) అదిగో మావాడొస్తున్నాడు. హే శిష్యా (Hurry up) హరి యప్.

(శాస్త్రి, సీసాయుక్తంగా ప్రవేశం)

శర్మ:- ఏం (Brother) బ్రదర్, గుండెలు ప్రాణాయామం వహుతూ వుంటే ఇంత లేట్ (late) చేశావు.

శా:- ఏడ్చావు లేవోయి వెఱ్ఱి మొహమా, నాలాంటి (Smart fellow) స్మార్టు ఫెలో ఒక పని కెళ్లాడంటే ఏదో వొక కుంభకోణం జరిపాడనుకో.

శ:- (శాస్త్రి చేతిలోని సీసాలాగుకొని) (I see) ఐ సీ అదేంటో శల విస్తారా పండిత్ జీ.

శా:- అల్లాగే శలవిస్తాకాని, శ్రీపాదతీర్థం కాస్త సేవించనియ్యి. (శర్మ సీసాచేతికి పూర్తిగా తాగి) ఏముందోయి. ఒక వెఱ్ఱి వెంగళప్ప జేబుకు బుద్ధి చెప్పాను. (మనీపర్సు చూపెట్టును)

శ:- (నవ్వుతూ) (My God) మై గాడ్ బలే హారిబుల్ క్రీచర్ వోయి ఏదీ పేకుపోండు.

శా:- (తూలుతూ) అయితేం బ్రదర్ యీ పాపిష్టిడబ్బును మనం ఒక దినంకూడ మన పర్సులో వుంచం, వుండదు, వుండ కూడదు. (పచారు చేయును).

శ:- (తూలుతూ) అరె, శాస్త్రి మహాశయ్ కాంతంగారిని పడితే మనజన్మంతా కనకమయమవుతుందోయి.

శా:- (Yes) యస్. కాని అల్లాటివాళ్ళ తెరువెళ్ళితే దేహశుద్ధి సరిగా అవుతుంది.

శ:- వెర్రినాయనా యిన్నాళ్ళనుండి నా ప్రతాపాలు తెల్సుకో లేక వట్టి చవటలాగా మాట్లాడావు. అవమానం. మొదటిసారి క్షమించాను.

శా:- ధన్యోస్మి మాటవరసకన్నానుగాని, కాంతలంటే కక్కుర్తి పడనా, నేను మాత్రం.

శ:- (నవ్వి) ఏముందా దేవుడు ఆ అందాల రాశిని ఆ ముసలి వృషభానికి ముడగట్టకుంటే, మన ఆనందాల కాహుతి చేసేగాదు.

శా:- (పిచ్చి) ఫ్లాష్. ఆవకాయముక్కలాగలె కరకరలాడ్తున్న ఆవిడ వయసూ, వలపూ, తలుపుకొచ్చేసరికి, నాగుండెలు గుభేలు మని, విరహాబ్ధిలో విరుచుకు పడిపోతున్నాను. తాళలేను (ఆవేశం)

క॥ ఆలేడిని మనకివ్వంజాలని ఆప్పైమ్రటీ చచ్చు చైదంబులకున్
ఫీజైై, యేమ్సటయూ, మన డైలీమాగతికి, డమ్మీడక్కాగనౌనా.

శ:- వహవ్వా, వవ్వా. శాంతింపుమో, షేక్స్పియర్ మహాశయా నీవాడదాన్ని గురించి, ఆసుధారకవిత్వమల్లి అల్లె విశిరే వరకు, నా మనస్సుగూడా మరీ ల్లొట్ట వేస్తుంది.

శా:- ఆహా (నీసాపట్టుకొని) దీనికంతా యీ మెడసన్నం మహా లక్ష్మియే కారణం. నాన మెంతటి వాళ్ళం.

శ:- అందుకే దేవిగారి కరుణారసం. ఆహాదపుస్తకం పారాలంటే మనకో దేవుడుండితీరాలి.

శా:- ఇప్పుడెల్లా మనకు లభిస్తుందో యి మన్మథుడా నన్నైనా అడ దాన్ని చేసాడుగాడా వెర్రిబ్రహ్మ.

శ:- వుప్పు లేని కారంలాగా వుంది. యిప్పుడు మనపజా అందుకే పెద్ద లేమన్నారు.

గీ॥ మద్యపానంపు కేళికా మధ్యమందు
నువిద లేకున్న అపచార మొదవ్రగాదె!
నూటు లేకుండ ధరియించు హేటువ్రాలె
ఖడ్గహీనమా యోధుని కరిగుభంగి.

శా:- (కల్యాణి పాట వినుట నభినయించి) హాలో బ్రదర్. ఏదో కమలాక్షి కంఠధ్వని వినబడుతూ వుందే మననోములు పండినవి.

శ:- (విని ప్రక్కకుచూచి) ఒక చక్కని సుందరి యిటు వేపే వస్తూంది. బెష్టు ఆపర్చునిటీ. యీ చెట్టుచాటున దాగుండి కేప్చర్ చేదాం. కమాన్.

(శర్మ శాస్త్రి ప్రక్కకు దాగెదరు. కల్యాణి మాధవులు బుట్టలతో ప్రవేశిస్తూ పాట పాడుదురు.)

—♦ పాట ♦—

బాలనాగమ్మలోని 'వసంతసుమనోవనము' మాదిరి.

ఈ వసంతవనవీధులలో విహారింతమురారె హాయి

కోమలజాజి కోర్కెదీరగ

ప్రేమంపు పూపొదరిండ్లగ

సీమంబుగాఁ దలదాల్చెగ

గులాబిమల్లె విలాసవతులు

వలాటముగ పూపుటముల్

వయ్యారముగ మేదాల్చెగ

సెమలిపడుచు లాటాడగ

తేటులు ఝుమ్మని శృతిమీటగ

కోయిల కన్నెల్ హాయినిజేరి

కుహూ కుహూ యనిపాడెగ

అహా, అహోయని నవ్వెగ

(పాట ముగించగానే శాస్త్రి, శర్మలు కల్యాణిపై బడెదరు. వెంటనే మాధవుడు కేకలువేస్తూ పరుగెత్తు చుండగా షికారుకు వెళ్ళిన ప్రమోదుడు పరుగెత్తుకొనివచ్చి కల్యాణిని కాపాడును. శర్మ పారిపోతూ ప్రమోదు నెత్తిపై సీసాతో గొట్టగా ప్రమోద్ మూర్ఛిల్లును. అది కల్యాణిచూచి)

క:- (జాలిప్రేమ) అయ్యో. నాకై దెబ్బతినిన, యీ దయామయుడు గొప్ప వంశీయుడుగా కనబడుతున్నాడు. దైవమా రక్షించవా. (ఆగి) యిప్పుడు నేను బిడియపడితే లాభంలేదు. (అనుమాన భయాలతో మెల్లగా ప్రమోద్ దగ్గరకూర్చొని ప్రమోదుని తలను తన తొడపై పెట్టుకుని విసరుతూ)

గీ॥ ఈ మహాభాగుడెవ్వడో ఎరుగనైతి

నాదు ప్రణయంపు సౌధంబు నాహరించె

ప్రాణమే లేని పూవులోఁ దేనెపోసె
శోభలేని నా జీవనజ్యోతియయ్యె.

(యోచించి, మాధవా మన అమ్మ కోప్పడుతుందేమో అసెళ్ళి కొన్ని పిడకలేర్చుకొండరాదు. నేనిప్పుడే వస్తాగాని.

మా:- తెలివొచ్చిన తర్వాత, ఆయనే వెళుతాడుగాని, నీవు రారా దక్కా వెళ్ళుదాం.

క;- తమ్ముడూ, తప్పుగాదు పాపం మంచివాడు. మనకోసం ఎంత దెబ్బతిన్నాడో చూచావుగామూ!

మా:- సరే మంచిది వెళ్ళుతున్నాగాని, నీవు తొందరగా రా(వెళ్లును)

(ఇంతలో ప్రమోద్ కదలి కనులు తెరవబోగా కల్యాణి తలదించును ప్రమోద్ గ్రహించి అధికాయాసం కనబర్చి నిశ్చలుడగును. అప్పుడు కల్యాణి తనలో)

ఉ॥ యీవలకాని చూపుపువ్వుని నేను, లేనవ్వునానుడెందముల్
హావసరాగకల్పిత సుధాంబుధి పీఁక తెప్పదేల్చి నా
కేవె మధూల్లలంపి గిలిగింతలు పెట్టుచునున్నదింక నే
నేవిధి బాయుదీసఖుని, నేర్పడఁ దేమితంబో దీనికిన్

(అంతట ప్రమోద్ లేచి కూర్చుండును. కల్యాణి లేచిపోబోవును)

ప్ర:- అబ్బా దాహంగా వుందే ఇక్కడెక్కడైనా నీళ్లుదొరుకుతయ్యా

క:- (నిల్చి) దగ్గరే చెలమవుంది. త్రాగుదురుగానిరండి(పోబోవును)

ప్ర,- నన్ను రానిస్తావా, నీవే తెచ్చిస్తావా.

క;- (చిరునవ్వుతో) నేను త్రాగితే బూడద ప్రాకుతుందా?

ప్ర;- ఓ తప్పక

క;- అబ్బ మీమాటలకేంగానిరండి. ఆయాసపడతారు.

ప్ర;- చేతకావటంలేదు. కొద్దిగా చేయందిచ్చావంటే—పోనీ నేనే వెళ్లి త్రాగుతా నీకు శ్రమెందుకు?

క;- (దీనంగా) మేమంటరానివాళ్ళం

ప్ర;- మనుష్యుల్లో కొంటేంటి అర్థంలేనిమాట.

క;- [ఆశ్చర్యం] ఆ. అంటే లేదా.

ప్ర;- [తటాలున లేచి చేయిపట్టుకొనును] నేను లేకుండా వెళితే మళ్లీ ఎవరయినా పట్టుకుంటే [ఇద్దరు నవ్వెదరు]

ప్ర;- సరిగాని; ఎంతవరకు చదివావు.

క;- ఏదో మాకు తగినట్టు, నాల్గవ క్లాసు మట్టుకు.

ప్ర;- ఆ. నాల్గు క్లాసులవరకు చదివి కూడ నీకీ అంటారని పిచ్చేంటి.

క;- ఆ. మేమెంత చదివినా యేంలాభం. మీతో సమం సాటి

ప్ర;- పిచ్చి పిల్లా ప్రేమకు కులమూ లేదు. మతమూ లేదు. నీకీ మాత్రం తెలియదా.

క;- [ఆశ్చర్యం] ఆ. ప్రేమా. తప్పు మీరు పెద్దలు.

ప్ర;- నేనూ నీమో స్తరు చిన్నవాణ్నే. ముసలాణ్నైతే గాదు.

క;- మీరసలు తప్పి మాటే పరచారు. నేను వెళుతా.

ప్ర;- ఇదిగో. నీకేం ఆయాసం కలుగ లేదు గదా. వాళ్ళవల్ల.

క;- [కాదన్నట్లు తల విసిరి] మీ కేన్నావల్ల

ప్ర;- No, No. ఇప్పుడు నాకు దెబ్బ బాధేమీ లేదు. వకటే తప్ప [నిట్టూర్పు విడచును.]

క;- ఇంకేమైనా బాధ. [ముందుకు రెండడుగులు వేయును.]

ప్ర;- [బాధ నభినయించి] ఇదిగో యిక్కడ [అనుచూ కల్యాణి చేయిని పట్టుకొని తన హృదయానికి హత్తుకొనును. ఒక చేయి భుజంపై వేసి రెండవ చేతితో సీసా పట్టుకొని] ఆహా ఏమి యీ మద్యపాన మహత్వము.

సీ॥ మద్యంబు సాగించు, మారణ హోమంబుఁ
దన యనుంగుల నేని దలఁప నీక

మద్యంబు సేవించు మోతకు ద్రోహంబుఁ
జను బాల ప్రబోధిన సాధ్వి యనక.
మద్యంబు చెరపించు సద్బ్రాహ్మ విభవాల
న్రొప్పిన తన వంశ ముఖ్యుఁడగు ననక
మద్యంబు సృష్టించు మానసి రోగాల
నుక్కు దేహంబుల చక్కఁగన్నఁ

తే॥గీ॥ బుద్ధి నిల బుగ్గిఁజేసెను శద్ధిపట్టు.
చనువు లన్నియు మఱపించు చదలుపుట్టు
భారతాంబను కడగండ్ల పాలుఁజేసె.
నాంధ్ర భూమిని ప్రేతాల కప్పగించె

దీని వల్ల పట్టణాలలోదురాచారాలుదినదినానికిమరీఎక్కువౌతున్నాయి
క;— నన్ను పోనివ్వండి.. ఆలస్యమైంది.
ప్ర;— వెళ్ళుదువు గాని. నేనొక టడుగుతా. నిజం చెప్తావా.
క:— [చిరునవ్వుతో] నే నెవుకల దాన్నిగాదు.
ప్ర;— కాదుగాని. వీరికి దానివి.
క;— (కాదన్నట్లుగా) ఊహు. (తలవిసరును)
వ్రి;— అయితే చెప్పు సవిస్తరంగా. నీపేరు, వూరు. కమ్మని మాటల్తో.
క;— కల్యాణి ... . యీ కనపడే వల్లె.
వ్రి:— ఆహా ఎంత కమ్మని పేరు. నీసౌందర్యానికి నీసుగుణాలకు నీ
వాఙ్మాధుర్యానికి దేవతలు పెట్టిన పేరల్లేవుందే కల్యాణి.
క;— మీ పేరు వినవచ్చా. [సిగ్గుతో]
వ్రి:— ఓ నాపేరా నీవొక్క సారి పిలుస్తానంటే చెప్తా
క;— చెప్పండి. విని సంతోషిస్తా.
వ్రి:— ఊహూ నీకు వింటె సంతోషమైతే నాకు పిలుస్తే సంతోషం.
మరి పిలుస్తావా.
క:— [చిరునవ్వుతో తల వంకించును.]
వ్రి;— "వ్రిమోహన్" వసి. అను. [చుబుకమును పట్టుకొనును.]

క:— [సిగ్గుతో కండ్లు కేసి చూచి] ప్రహ్లాద్ (నవ్వును)

ప్ర;— [కొంచెమునకొసి దృష్టికలిపి] కల్యాణీ!

(ఇంతలో మాధవుడు అక్కా—యని కేక వేయును.)

క;— నే వెళుతా. విడవండి.

ప్ర;— రేపు మళ్ళీ కలుస్తావా యిక్కడ నే యీవేళకు.

క;— [తల వంకించి వెళ్ళలేక, వెళ్ళలేక వెనుకకు చూస్తూ వెళ్ళును.]

ప్ర;—[కొంతవడి నిశ్చేష్టుడై]

గేయం. ప్రణయంపు జేనియల్ - బాగుగా పూరించి
హృదయ పేటిక లోన బదిల పరచిననాడు
కలశంబు పారిపించి గగనంబునకు నెగసె
మలయ మారుత మయ్యెనో.

ప్ర థ మాం క ము.

మూడవ రంగము

[ఇంట్లో ప్రహ్లాద కుమారుడు కుర్చీ పయి కూర్చుని]

మనసే మాదిరి

ఎటులా! మనుదుక్- నినునా- ప్రేయసి గాం జేకొనకా.
తేనెల్ చిల్కెడు భాషణాల్
లేటులు భ్రమియించు కన్నవల్కన్
జాళువా, ఛాయను దుటించెడు
సౌందర్య రాశిన్ నేనెటు మ తున్..........ప్రేయసిగ......

(కొంత యోజించి) విచారము. మన సాంఘిక స్వార్థారాధకులు తలపున కొచ్చినపుడల్లా, నా గుండెలు చెదురుతూ వున్నవి, సకలదేశ శిరోమణియై సర్వ కళాన్విత ప్రదమై సకల శాస్త్ర సంపన్నయైన, మన దేశ మాతను అస్పృశ్యతా పిశాచాని కప్పగించడం వల్ల, చిక్కి శల్యి, సగమైపోం గోముఖ వ్యాఘ్రములైన మత కర్తలు బీదల పాలిటి పెనుభూతమై అంటరాని తనానికర్పించి

భూలోక నరకాన్ని సృష్టించారు. (కొంత విచారపడి, సత్పథంలో వచ్చినా సార్థకమౌతుందీ మానవ జన్మ కాబట్టి.

ఉ. మానసమా! వ్యథం బడకు మాధురి మంబగు ప్రేమవాహినిన్
మానిని గూడి భావిని ప్రమాదము లెన్నియు సంఘటించినన్
యానము జేసి ధర్మ సముపార్జన సేయుటమేలు కాలమం
దూనిన యస్త్రముల్ దిగిచి యుండుట పాడియె! ధర్మకాంక్షికిన్.

ఏది ఎటులైనా. కానున్నదే యగును.

[ప్రమోద్ అని పిలుస్తూ శ్రీ వల్లభుడు కాంతంతో ప్రవేశించును. ప్రమోద్ లేచి నిలబడును.]

శ్రీ;— (కూర్చుని) ఏం భోజనం చేయలేదట. ఆరోగ్యం సరిగా లేదా

ప్ర;— ఏం లేదన్నయ్యా యీపూట ఆకలి లేదు.

కాం;— ఏం దాచి పెడ్తావులే. నీముఖ లక్షణాలే చెప్తున్నాయి. పెండ్లి కావాలని..

శ్రీ;— అబ్బాయీ నీకేమైనా కావలసియుంటే నన్నడగ కూడదూ నీకేం తక్కువ.

కా;— పెళ్ళాం కావలె నని కూడా అడుగుతాడేమిటి.

శ్రీ;— అబ్బ నీవూరుకోవే. పానకంలో పుడకలాగ.

ప్ర;— కావల్సిం దేమీ లేదన్నయ్యా. యింక ముందు చదవాలనే విషయం తప్ప

శ్రీ;— నీయిష్టమున్నంత వరకు చదువు. నేవద్దన్నానా. కాని కల్యాణం కాస్తా చేసుకొని వెళ్లితే నాప్రాణాని కెంతో తృప్తికరంగా వుంటుంది.

కాం;— ఇంకేం కావల్సిందేదో కాళ్ళకు తగిలినట్లైంది.

ప్ర;— (దుఃఖ వార్షములతో) క...ల్యా...ణం.... ...

శ్రీ;— ఏమోద్ మాటలాడవేం. పక్షం రోజులలోనే సరగముహూర్తం

ప్ర;— అన్నయ్యా క్షమించండి. నేను యల్. యల్. బి. ప్యాసయి
దాకా పెళ్ళి చేసుకోను.

శ్రీ;— (విచారాశ్చర్యములతో) అంతానిశ్చయమైన తర్వాత యిదేమి
వెర్రి. అంతగా అయితే పెండ్లి కాగానే దంపతులు వెళ్ళు
దురు గానిలే

శాం;— పదివేల కట్నం నగదు. నీకేం కొదువ. అదే డబ్బుతో
మద్రాసులో కాపరం పెట్టినా పెట్టవచ్చు.

ప్ర:— అబ్బా డబ్బుకు కాదమ్మా... ...

శ్రీ:— ఎన్నడూ నామాటకు జవదాటని వాడవు కదాయని పెద్దవాళ్ళకు
మాట యిచ్చి కట్నం కూడా తీసుకున్నానే.

శా॥ నామాటల్ జవదాట వంచు మదినన్నన్ మించితో నీవు యీ
వ్యామోహంబున దమ్మ్రడంచు వసువుల్ వాంఛించితిన్ మాలుగా
నామాంద్యంబు విడంగ లోక మెచ్చుటకై నైరజ్జ్యంబు జేసి మో
మేమాత్రంబును జూపకుండ దగు శాంతిరీతి జేయుంగ దే.

శాం;— చదువుకున్న వాడవని యింత చెబ్బిస్తే... ...

ప్ర;— (తీక్ష్ణణంగా) డబ్బు కొరకు గాదమ్మా

గీ. పెండ్లి మాటట సౌఖ్య సంప్రీతి కొరకు
ధనమునకు గాదు చుట్టాల దనుపు గాదు
నేటి లోకాన, కట్నాల ఘాటి వలన
కాపురము లెన్నొ కలుషాబ్ధి గలిగి పోయె.

శ్రీ;— ఓహో అయితే యిప్పుడు నే చెరుపుకై చేస్తానన్న మాట.

ప్ర;— కాదన్నయ్యా. నేనేదన్నా మీకు కష్టంగా వుంటుంది. గాని
నన్నడగకుండా పిల్లను నాకు చూపకుండా హఠాత్తుగా నెత్తిపై
పర్వతం వేయుటం భావ్యమా.

శ్రీ;— (క్రోధావేశాలతో) భావ్యాభావ్యములు తెలుసుకుటానికి నేను

నీ యంత చదువుకున్నవాడనా (కొంత ఆగి) నిన్ను సాకి చదువు చెప్పించి నందుకు బాగా బుద్ధి చెప్పావు.

సీ. చిన్ననాటను గోలె కన్నదండ్రిని బోలి
లాలించి నందుకీ లాభమయ్యె
అడుగక మున్నె నిన్నన్ని సౌఖ్యంబులు
సాగించుటే నాకు దోసమయ్యె
బొక్కసంబందున్న రొక్కము వెచ్చించి
చదివించుటే యపచారమయ్యె
తుచ్ఛ భాషలోని యచ్చంపు పసయిట్టు
లార్ష ధర్మంబుల నణచుటయ్యె

గీ. పండ్లకై రాయి విసరుటే గండమయ్యె
ననది యను భావమున జ్వలనుని ముఖమున
ముద్దుగొని నట్టులయ్యెను రద్దిచేసి
పరిభవాగ్నిలో నను దగ్ధసల్పెకయ్యొ

ఢి:— నన్నేమయినా దూషించండి. నా మనస్సంగీకరించటం లేదు. నా మనస్సంగీకరించని విషయాలన్నీ అనర్థదాయకాలే.

శ్రీ:— (తీక్షణంగా) ద్రోహివి. చేసుకోకుండా వీలు లేదు. కాదంటావా అనుభవిస్తావు. రెండు దినాలు గడువిస్తున్నాను. ఏదో ఒకటి తేల్చి చెప్పు. (చరచర పోవును)

కాం:— యివ్వాళ రేపటి విద్యావంతులు పెద్దవాళ్ళ పరువు బాగా నిల్పేటట్టుందే.

ఉ. చక్కని చుక్క వంటి యొక కన్యను పెండ్లి సేయ నెంతయో
రొక్కము గప్పమిచ్చినను రోసితివక్కట! నీవు పూజ్యులన్
యిక్కరణిన్ దిరస్కృతిని హీనులఁ జేయుట పాడి యయ్య నీ
శక్తిని జూపి నంధునకు చాల్పడి దర్పణ మిచ్చుటయ్యెడిన్.

(నిష్క్రమణ.)

ప్రి:- (కొంతతడవు యోజించి) ఏంచేసేది ముందుకు బోయిన నూయి వెనుకకు పోయిన గోయి (ఆగి) అవును నాఆత్మ సాక్షిగా ప్రేమించాను. ఇది పెద్దజీవిత సమస్య. నాసోదరుడు నా భావిజీవిత పరిష్కారాసి కెల్లప్పుడు సాయపడడు గదా. పైగా ఒక అమాయక పిల్లకు ద్రోహం చేసిన వాడనవుతాను. (ఆగి) రెండుదినములు గడువుమాత్రం యిచ్చారు గదా. యీ రోజు ప్రోగ్రాం ప్రకారం నాకల్యాణిని కలుసుకొని రేపేవిధంగానయినా మద్రాసుకు పలాయనం చెప్పడమే శ్రేయం. లేకున్న అన్నగారి యెదుట విరోధినై తిరగాల్సొస్తుంది.

తే॥ గీ॥ ఆత్మసాక్షిగఁ ప్రేమించి నట్టిబేల
నిటుల విడచిన గారుచీఁకటులె యలము
నాదు ప్రణయంపు జీవిత మందిరమున
బ్రతికి ఫలమున్నె జీవచ్ఛవంబు వ్రాలె

ప్రథమాంకము—నాల్గవరంగం

(అడవిలో కల్యాణి, మాధవుల ప్రవేశం)

క:- మాధవా, వారొస్తున్నారేమో ఆగట్టెక్కిచూడు. (మాధవుడు వెళ్లును) వారింతవరకు రాకపోవటానికి కారణమేమై యుండును.

పాట (ధీరధీరే మాదిరి)

జాగదేలా ననుడాయనీకు విచారమేలనోయీ
మల్లెపూవుల చల్లగాలిక బనిచితిని నీకై
రాగపద్మినీ తేనెలానగ రాగదే సఖుడా
వేగరమ్మిక వేళయయ్యెను వేగపోవలయుకా.

(ప్రమోద్ వెనుకనుండివచ్చి కల్యాణి కన్నులుమూయును)

క:- (ప్రమోద్ చేతులుపట్టుకొని) అమ్మ దొంగ. దొరికాడు

ప్ర:- దొంగపేరు?

క:- నాకు తెలియదు విడిస్తే చూచిచెప్తా.

ప్ర;- చెప్తేనే లేకుంటే ఉహూ

క:- నా దొంగే ప్రేమదొంగ

ప్ర:- (విడిచి నవ్వుతూ ప్రక్కనకూర్చుని) ఎంతసేపైనదివచ్చి

క;- ఎంతసేపైతేనేం ఎంతైనామీకు మగవారుకదా

ప్ర - కొంపదీసి ఆడదాన్ననుకున్నావా ఏం?

క;- మీ మాటలకేం లెండి

ప్ర;- సరికాని నిన్న జరిగినసంగతంతా మీ అమ్మ నాన్నకు తెలిసిందా.

క:- ఎలా తెలుస్తుంది నే చెప్తేగా.

ప్ర;- మాధవుడు చెప్పాడేమోనని... ...

క;- మాధవుడు మనవిషయంలో అలాచెప్పేవాడుకాదు.

ప్ర;- ఏమో ఎలా తెలుసు

క;- చెప్పడండీ మహానుభావా

మా;- (నవ్వుతూవచ్చి) నేనుమాత్రం చెప్తానా, కాని

ప్ర;- ఇంకా కానీ ఏమిటోయి మాధవ్

మా:- (సప్తస్వరములలో) ఈ-రో-జు-నే-చె-ప్పా-తా ను చె-ప్ప-క నే-నుం-డ-లే-ను

ప్ర:- అబ్బో నీకు సంగీతంకూడ వచ్చునే

మా;- మరేమనుకున్నారుసార్, బాగావచ్చు

ప్ర;- (పొట్లం చూపెట్టి) ఏది మాధవ్, ఒక్క పాట పాడు పొట్లం యిస్తాను.

మా- ఊహు, పొట్లాలకి పుట్నాలకి పాడేపాటకాదు.

ప్ర- మరేంగా[illegible]లో చెప్పు

మా. నాకు పెద్ద వినాయకుడు కావాలి

ప్ర- యేంచేసుకుంటావు

మా- మీ యిద్దరికి కష్టాలు రాకుండా పూజిస్తా (అంతా నవ్వుదురు)

క- తెప్పిస్తారుగాని పాడరా రింబారట

మా- పాడమన్నారా సార్ అటు ఇటు చూచారంటె చప్పున ఆపేస్తా

(ఎగురుతూ)

వ్రి- అచ్ఛా బలే చలాకీకుర్రాడు

పాట — సావనకే నజారేహై, మానిరి.

మా- కోకిల కన్నియలు కూసెగా కుహూ కుహూ ఆకసమున కెగసెగా ఆహాహోహో

పడతుల గూడిన బాతులు నీటగా బుడబుడ దేబ్బుబదేలా

తేటులు తేనియలానుచు నవ్వేగా ఆహాహాహా... హాహా

ఇక చాలునా

ప్ర;- చాలులే పాపం అలసిపోయావ్ ఇదిగో (పొట్లం ఇస్తును)

క- మీ రేదో విచారంగా కనబడుతున్నారే ఎందుకో నాకు చెప్పరా

ప్ర- యేమీం లేదు కాని...

క- సాక్షీగా చెప్పండి లేకుంటే నాకు కుశాపావుండదు.

ప్ర- కల్యాణి నా జీవితానందం నీచేతులోవుంది.

క- నా చేతులోనేవుంటే ఇంకాకావల్సిందేమిటి. అదేదో చెప్పండి

ప్ర- యేమీ లేదుకాని రాత్రి మా అన్నగారు పెండ్లి చేసుకోమని పదివేలు కట్నమిచ్చారని బలవంతపర్చారు. దానికి నేనొప్పుకోలేదు. అందుపై వారికి కోపం కలిగింది.

క- (విచారంతో) అయ్యో పొరబడ్డారు. మీ అన్నగారి మన సెంత నొచ్చిందో. (ఆశ్చర్యంతో) అంతలో పదివేల కట్నం ఎంతనష్టం.

ప్ర- అవును నా మనసార ప్రేమించిన నిన్ను వదలటం నష్టమే

క- అదిగాదుగాని నాకురించేకదా యివన్నీ...

ప్రి- అబ్బా అలాంటి విచారం, నా కణుమాత్రం లేదు నీవే నా సర్వ స్వము నన్ను నమ్మ, [చేయి పైనవేసి]

సీ॥ హృదయంబు నీయందె పదిలంపరుపఁగ నేను
శపథంబుజేసితి, స్వాంతమందు
అధివసింపఁగఁజేతు నారామవీథులఁ
లీల నా ప్రణయదోలికలయందు
సుఖసుఖనోకను. చుక్కానివీవని
సాగింతుఁ జీవన శరధియందు
ప్రేమకు కులమను సీమంబు లేదని
చాటింతు మానవ సంఘమందు

గీ॥ అవిరళానంద వనవాటికాంగణమునఁ
స్వేచ్ఛవిహరింతమింక రమ్ము శీఘ్రగతిని
ఆది దైవికములన్నె నధిగమించి
స్వర్గసౌధాల నిర్మింప జంకనేల

క- [దీనంగా] మీరు నన్నింత గొప్పగా భావించారంటే నాకు పాపం కాదు.

ప్రి- ఏమీకాదు మన ఇద్దరిలో బేధం లేనప్పుడు

మా- మీరిద్దరొకళ్ళైతే నేనొఖణ్ణే ఒకటా నరేమంచిది నే వెళుతా

క- ఎక్కడికేం

మా- ఇంటికి

ప్రి- దేనికి

మా- దేనికంటే. అక్క నాజంటవదలి మీజంట కూడిందని అయ్యకు చెప్పానికి.

క- ఒరే పిచ్చితండ్రీ తప్పుగామ అయ్యతో చెప్తే. నీవూ మా జంటవే.

ప్రి- ఔను మాధవ్ మీ అక్క చెప్పింది నిజం.

మా- అట్లయితే సరే. నేను వెళ్తానులే

వి- కల్యాణీ ముందు జరుగవలసిన విధానమేమిటి

క= మీ యిష్టం

వి- నేనొక్కరోజు కూడా ఇంట్లో వుండే వీలులేదు.

క- యేం మీ అన్నగారొద్దన్నారా

వి- ఇంట్లో వుంటే ఆయన చెప్పినట్లు వినాల్సొస్తుంది

క- అంటే పెళ్ళిచేసుకోవాల్సొస్తుందా... చేసుకోండి... నానుంచి మీకెడబాయటం

ప్ర:- ఛన్. ఇదో మళ్లీ ఆపిచ్చి ధోరణి మొదలెట్టావంటే పిచ్చివాణ్నై పోతా నీ యిష్టం.

మా- మీరు పిచ్చివాళ్లయితే మాబడి పిల్లలమంతా మీ వెంటబడి వేధిస్తాం. అప్పుడేం చేస్తారు (నవ్వును)

క:- మాధవా పెద్దవాళ్ళలా అంటే తప్పుగాదు. (ప్రమోద్ తో) అలా అన్నానేగాని మిమ్ము విడచి నేను మాత్రం వుంటానా?

వి:- కల్యాణీ అలాగైతే రేపు యీపాటికి ఆకనపడే గట్టువగ్గరకురా నేను నీకొరకై వేచియుంటాను.

క:- ఎక్కడకు వెళుదాం

వి:- మద్రాస్.

క:- హాయిగా స్వతంత్రజీవనం చేదాము

క:- అబ్బో అది బాగుంటుందా. లోకంలోనింద. తలిదండ్రుల కోరంధ.

ప్ర:- (దగ్గరకు తీసుకొని) పిచ్చిపిల్ల ఇంత అమాయకురాలవైతే ఎట్లా ఒక పవిత్రమైనపని చేసేటప్పుడు ఇవ్వన్నీ చూస్తారా

క:- ఏమోనండి నాకు భయమేస్తుంది తలచుకుంటే

ప్ర:- (తీక్షణంగా) సరే నే వెళ్లుతా. నాతో నీకేంపని (పోబోవ)

క:- (చేయిపట్టుకుని) ఊహూం నేను పోనివ్వను

వి:- (పైనచేయివేసి) కల్యాణి, నీమనస్సులోవుండే అనుమాన భయాలు నాకు తెలియనివికావు. మన దేశంలో ప్రాక్తనమతాధిపతులు స్వాతిశయంవల్ల ఆత్మానాత్మ వివేచనాశక్తిశూన్యులై కోరిక తీరికనెత్తి తమకు నీచసేవ జేయడానికి కొంతమంది దౌర్భాగ్యులను తమ అస్పృశ్యతా పిశాచావేసిత శిలా హృదయాలకు బలియిచ్చారు దానికి విద్యాలేశ శూన్యులు మూఢవిశ్వాసపాటవ సంపన్నులైన వీరు దాసోహం అన్నారు. పెద్దల శాసనాలెలావున్నాయంటె.

గీ॥ కుక్కముట్టిన యన్నంబుఁ గుడువవచ్చు
హరిజనుం ముట్టుటే, యిట అంటుదనము
మూషికము లెప్పుసేవించు మూర్తిముఖముఁ
జూడగారాదు, మానవసోదరుండు

కాబట్టి ఇలాటి ఖర్మచండాలురైన పెద్దలకంటె జాతిచండాలురే వుత్తములు.

క:- అందుకే ఇలాటిదౌర్జన్యాలన్నీ సహించలేక హరిజనులు తమకు సమాన సభ్యత లభించే యితర సంఘాలలోకి దూకుతున్నారు దాంతో మన సంఘం సన్నగిల్లుతుంది.

వి:- కనుక యీలాటి తలాతోక లేని సంప్రదాయాలకు గొర్రెదాటుడుగా తలయూచటం ధీమంతుల లక్షణంకాదు అదిగాక

గీ॥ వేదశాస్త్రములందు, కేగాధలందు
నంటరానట్టి వారుంపు రనఁగ లేదు
వేద సూత్రాత్మకంబుగాఁ వెలయుమతము
తోడిసోదరులను కడఁద్రోయఁగలదె?

క:- ఏదేశంలోనైనా అంటరాని ఆచారంవుందండీ?

ప్ర:- ఎక్కడా లేదు. ఏదేశమందైనా ఏజాతియందైనా వుత్తమజన్ముడైన మానవునికి అంటరాని తనము కల్పించిన బుద్ధిమం

తుం ఇంతవరకు పుట్టలేదు. ఇకపుట్టేదు మానవులు సమానులు ప్రేమ పవిత్రం.

క;- ఆహా ! ఇప్పుడు నా అనుమాన భయాలన్నీ అంతరించినై.

ఉ॥ దబ్బరమైన మబ్బుతెరఁ దప్పఁగఁ బాపితి, జీవితేశ ! నన్
గొబ్బున సత్యభాస్కరుని క్రొందెలి చాయలఁ దేల్చి, అచ్చపుం
నిబ్బరమైన తెన్ను గుది జూపితి! జీవిత ధన్యనైతి, నా
ప్రచ్చెడు రాగ హృత్సుమముఁ రాల్చితి నీపదమందు నేలుమా.

ప్ర;- సత్కార్యాచరణానికి ప్రథమంలో ఎన్ని యాటంకాలు కల్గినా ధైర్యంతో ఎదిరించి మనబోంట్లు యౌవ్వనులు మార్గదర్శకంగా పనిజేసి, సంఘదురాచారాలను తొలిగిస్తేనే కాని దేశోన్నతికి కొంత దోహదం కలగదు. కాబట్టి మనమిప్పుడు వర్ణాంతర వివాహామాడి సంఘోన్నతికై పాటుబడడమే నామనోనిశ్చయం

క:- మీయిష్టమే నా యిష్టం. నిజంగా యింత పాడు సంఘంలో వుండటంకంటే, ఎక్కడనో పవిత్రమైన జీవనం గడపడమే బాగు. ఆఁ అయితే రేపేనా మన ప్రయాణం.

ప్ర:- ఆఁ ఆఁ తప్పకుండా రేపే. మళ్ళీ పిచ్చియూహాలు పడకేం సరిగ్గా యీ వేళకే,

మా:- మరి నేనో.

క:- నీవు మాతోనే నిన్నువిడచి మే ముంటామా.

(వెనుకనుండి తండ్రి రామన్న ప్రవేశం.)

రా:- ఏం బుద్దేయిది. ఎందుకొచ్చారిక్కడికి.

మా:- (తండ్రి చేయిపట్టుకుని) పాలాని కెళుతున్నామయ్యా.

రా;- యీ నెవరు ఎందుకొచ్చాడిక్కడికి.

మా:- ఎవరో మాకు తెలీదు. షికారుకొచ్చాడట. మేము పాడుడూ వెళ్తావుంటె విన్నాట్ట, బాగుందట, అందుకేవచ్చి నన్ను బతిమాలి, పాడించి, యీ మిఠాయి పొట్లమిచ్చాడు.

ప్ర;- మీ అబ్బాయి చిన్నవాడే కాని, చక్కని పాట ... ...

రా;- అయితేమాత్రం మీరు పెద్దకులస్థులు అందులో వుచదుకున్న వాళ్ళు. మాబోటి అంటరానివాళ్ళ పిల్లలతో కులాసా చేయటం మర్యాదేనా ?

క;- వారు మంచివారు మమ్మేమీ అన్లేదు.

రా;- ఏడ్చావు వూరోకో.

ప్ర;- ఇంతమాత్రానికే కోపమెందుకయ్యా.

రా;- కాదండీ, మేమెంత నీచజాతివాళ్ళమైనా మాకూ అభిమాన ముంది.

ప్ర;- నేను లేదన్నానా మనుష్యులంతా సమానులే. అసలు కులంలో ఏమున్నది ? గుణం మంచిదైతే అంతా పెద్దవాళ్లే.

రా;- సరే మాటలకేం లేండి శానా చెప్పొచ్చు. (పిల్లలను) రాండి వెర్రిమొహాలు. (ఇద్దరిని లాగుకొని వెళ్ళును.)

ప్ర;- (యోజించి) నా కల్యాణి మాప్రోగ్రాం ప్రకారం రాకపో వునా అదెన్నటికి జరుగదు. నావలెనే ఆమెకు మాత్రం ప్రేమ లేదా ?

మ॥ ప్రణయాందోళిత డోలికాహృదయమే పద్మాక్షి యక్షిద్వయీ
జనితప్రేమ సుమాస్త్ర సంక్షుభితమో చాలుక యదేచాన య్యే
యుని మేషాంగనయైన శాంతినిసునే య్యాపాణికిన్ యొక్కరో
గనిదానంబున మంచు వేరొకటిడంగాఁజెల్లునే యుర్వారన్.

ప్రథమాంకం — సమాప్తం.

కల్యాణి

★

ద్వితీయాంకం

(మొదటిరంగం)

(మఠంలో భక్తులు కూర్చొని యుందురు. శర్మ, శాస్త్రి బ్రహ్మచారి వేషాలతో చెరొక ప్రక్క నిలబడి కైవారం చేయుచుండగా, స్వామీజీ ప్రవేశం)

(కైవారం) శ్రీ మదఖిలార్యావర్త, వేదమతాచార్య, సకల విద్యాసారసముచ్చయ, సులక్షణ సారసంగ్రహ, లీలామానుషవిగ్రహ శబ్దరత్నాకర, అస్ఖలిత బ్రహ్మచర్య దీక్షాదక్ష, యోగాభ్యాస దర్పణ ప్రతివాది భయంకర కామినీ జనసంతాన కల్పద్రుమ, కవిరాజ విరాజిత సకల ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కుంభత్కుంభినీ కంఠీరవాద్యనేక బిరుదాంకిత శ్రీ శ్రీ జగద్గురు జీవన్ముక్త అవధాని శిరోమణి స్వామీజీ బహుపరాక్.

స్వా:- భక్తులారా! మేము తెలుపియ్యబోవు శ్రీసూక్తులను చక్కగా నిశ్చల మనస్కులై విని తరించుడి. (పురాణం)

చం॥ తనువులు బుద్బుదంబులిక దారసుతాదిక భోగభాగ్యముల్
గనఁగనదియుక్త నధఃపతనకారణముల్ భువివచ్చునప్డు, చిక్
గిన పుటమేని తేగలడె కిల్బిషుడై దివికేగునప్డు, మో
దిన ప్రతియామ్యకింకరులఁ దేలిక జేయుటకైన, నొక్క కా
సును గొని పోని వెఱ్ఱులిల జొంగలుగక్కుచు బేవసాదలన్
నెనయగలేని బాధలిడి యేడ్వగజూచుచు నుంద్రుగాని, రా
ముని పదచింత నాత్పరత ముష్టిగనంధుని కంగహీనుకేన్
దమకుఁగలట్టిదాని నొక దమ్మిడియైన నొసంగరీ భువిన్.

(స్వామి పైపద్యాలకు తాత్పర్యం చెప్పే సమయంలో భక్తులు చెంపలు వేసుకొనుట దండములు పెట్టుట జరుగును. శర్మ, శాస్త్రి

కనుగీటుకొనుదురు. పురాణం ముగించిన తర్వాత తీర్థమిచ్చును. యంత్రాలు మంత్రాలు డబ్బువసూలుచేయుట జరుగుచుండును.)

భక్త - (శర్మతో) సాములారూ నాకు పిల్లలు పుట్టేటట్టు ఏమన్నా యంత్రం యిప్పిస్తారూ. పురుటికోజు మీకు మంచికట్నం యిప్పిస్తాగాని.

శర్మ:- మంచిది నీభార్యను తీసుకురావొయ్యి అదెంతపని.

భక్త:- ఇంకా పెళ్ళిచేసుకోలేదు బాబూ.

శర్మ:- నీదుంపదెగ వెర్రినాయనా పెళ్లాం లేకుండా పిల్లలను ఎలా కంటావొయ్యి.

భక్త;- నీ కెందుకోయి పెళ్లాం సంసారం చేయలేనివాడికి అని అంటున్నారు. అంతా చేసుకోమంటారా. సామీ.

శర్మ;- ఫరవాలేదు చేసుకో గామూ పహిల్వానంత వాడవు మా మంత్రబలంవల్ల నీభార్యకు సంతానం కలిగేటట్టు చేస్తాం.

భ:- మీరామాత్రం హామీ యిచ్చారంటే రేపీపాటికి పెండ్లిచేసుకొంటా యింత మీదయవల్ల పిల్లో బీరకాయో కలిగిందంటే నవ్వేవాళ్ళ మొహాలన్నీ మాడిపోతాయి.

(మ్రొక్కును. అందరు నవ్వెదరు.)

శా;- ఇక అంతా వెళ్ళవచ్చు రేపీ వేళకు యింకా మీ స్నేహితుల యుక్తంగా వచ్చి స్వామివారిని సేవించుకుని మీ మనోభీష్టాలను నెరవేర్చుకోండి (భక్తులు వెళ్లుదురు.)

స్వా,- (నవ్వుతూ) (My dear) శిష్యా త్వరగా వూళ్లో కెళ్ళి, రావలసిన డబ్బు వసూలుచేసి దేవిగారి ఆరాధనకు కావలసిన పూజా ద్రవ్యాలు సేకరించుకొనిరండి.

శ;- (Yes Your Majesty) (శిష్యులు వెళ్ళుదురు,)

(కాంతం ప్రవేశం)

సా:- (Hollow Mydear Kantam) దయచేయండి దేవిగారు.

కాం:- (దగ్గరకూర్చొని) ఓహో దేవర వారి బూచివేషంలో ఎంత సేపుంటారు. (గడ్డం లాగబోవును.)

స్వా - (Allright) ఇదే తీసేస్తాగా మీకెందుకీ శ్రమ. (గడ్డంతీసి) సరే గాని కొద్దిగా స్వామివారి జిహ్వాభిషేకం చేసుకుని తరుణో పాయం జూచుకో.

కాం:- (సీసా తెచ్చి నవ్వుతూ) మీ ఘోటక బ్రహ్మచర్యంలో నాకిది వరకే తరుణోపాయం లభించింది. ఇప్పుడు యీ సారాబుడ్డికి కూడ లభిస్తుంది. (ఇచ్చును.)

స్వా:- (త్రాగి) ప్రేయసీ నీ అధరామృతమును గ్రోలి యీ దాసుడు గూడ తరించెననుటకు సందియమూ.

కాం:- ఓహో స్వాములవారు భక్తరాజులై వారాలుకూడ భట్టీ పెట్టారే.

స్వా:- Yes మనం all in all మనకురాందే లేదు యీ నిమ్మకాయ వాట ప్రపంచములో నేటివరకు మా ప్రతాపాలు దేవిగారికి విన్నవించుకోక పోవటం మహాపరాధం. (లేచి) ఓ సంపన్నంధాయిని, ప్రేమవాహిని, కామిని, అవధరింపుము మదీయ ప్రతాపాలు.

సీ. అవతరించిన నాడె అమ్మను పట్టితిం
బిచ్చి ప్రపంచంపు కీడవదల
చదువు కాలమునందె సంగడీండ్రులఁ బన్ని
గడియుంచితిని, మొనగాని బిరుదు
డబ్బు విచ్చలవిడి నబ్బకుండమి దండి
నాహుతిచ్చితి నాదు వ్యసనములకు
ఆస్తిపాస్తులను దద్దమ్మ పట్టాలకై
మాన్యాశి పొట్టన మాలు పెడితి
గీ. కల్లు సారాయి భగవతి కరుణ బడయఁ
ధనమదాంధుల శిరముల దునిమినాడ

మానవాతీత కార్యముల్ బూనియిటుల
యీ అనంత జగాన నిక్కేలుచుంటి.

కాం:- భళీ. ఇక చాలించండి మీ ప్రతాపాలు నేవెళ్తా.

స్వా:- ఆఁ మర్చాను. ఇదిగో మీ ప్రమోద్ ... ...

కాం:- ఆఁ తెల్సింది. ఒక కడహారి పిల్లతో కాళ్ళకు బుద్ధిచెప్పావట అంతేకదు.

స్వా:- అంతే, కాని ఇదేం రోగం. మాలముండతోనే, దానమ్మ కడుపుకాల అదీ భలేదే.

కాం:- అది యౌవ్వన రోగం. శుద్ధబ్రహ్మచారి గానికి నీకేం తెలుసు దాని తత్వం ఎట్లుంటే.

గీ. సమధికానంద డోలికల్ సంతరించి
రాణమొప్పారు ప్రణయంపు రాణిగాదె?
తలపు కేనట్టి కాంతను, తార్ప జూడ
బలిమిచే, వంగనామాల నలఁదుటౌను.

స్వా:- నీ గొంతు నొక్క. నీమనసు గ్రహిద్దామని నేనంటే, నాకే బాగా బుద్ధి చెప్పావే. అయినా, నాయౌవ్వన రోగానికి ఎప్పటికప్పుడు నీవే తగుచికిత్స చేస్తూవుంటె ఆ తత్వం తెలుసు కోవాల్సిన అవస్థ నాకెందుకు.

కాం:- మిడికావు కాని ... ...అందుకే మొన్న రాత్రి మావారు నేను ఎంత బలవంత పరచినా పెండ్లికి వప్పుకోలేదు. ప్రమోద్ పది వేల కట్నాన్ని కూడా కడ ద్రోశాడు.

స్వా:- అబ్బా. పదివేల కట్నాన్ని కూడా వదిలాడంటే. ఆ అందాల సుందరి అతని అమాయిక హృదయాన్ని చురుక్కుమని హావ్వాయి చువ్వాలె అమాంతంగా అకాశ పథానికెత్తుకు పోయిందన్న మాట.

శాం:- అవును, అంతే.

చ. నవనవలాడు యవ్వనము నాట్యము సేయఁగ నుంగవన్ మదిన్
జవులు బుకెత్తఁ లేవలపు జల్లుల వెన్నెలల్లు సెజ్జపై
వివశత మేల మాడ, సుమవిల్తుఁ మానుపి మోహనాంకనిన్
గవయఁగ లేని ముద్దియలు గంగమ కౌగిలి డాయుటేతగున్.

స్వా:- భలే మాటన్నావు. భవదీయులు వచ్చేటప్పుడు మీ ముసలి పీనుగేం చేస్తున్నాడు.

శాం:- తమ్ముని వియోగం వల్ల హృదయావేదనోన్మత్తుడై మంచం పట్టడం చేతనే యీ రోజు ఇంత సేపు యీ సంతానచింతా మణి సేవ చేసుకోగలిగాను:

స్వా:- అయితే యీ దెబ్బతో మీవారు ప్రాణేశ్వరిని మాను వదిలేసి పరమేశ్వరుని సేవించుకోరు గదా?

శాం;- [తెచ్చి పెట్టుకున్న కోపంతో] అలాఅన్నావంటే అగ్గికురిపిస్తాను జాగ్రత. (పెడ ముఖం పెట్టును.]

స్వా:- ఓహో మా దేవి గారికి గుగ్గిలం గొడవ లేకుండానే అంతలో ఆవేశం కలిగిందే.

శాం;- అవును. ఆడదంటే అంట్ల వెధవలకి కూడా అహంకారం కలుగుతుంది. యీ దేశంలో ఆడదై పుట్టడం కంటే గాడిదై పుట్టుట మేలు.

స్వా;- (గడ్డం పట్టుకొని) *My Dear Empress* అడిగోన్ పై యింత అగ హంకరిస్తే ఒక గడియలో యీ వెధవ బ్రతుక్కి తిలోదకాలిస్తాను.

శాం;- (స్వామి నోరు మూసి) యీసారి యిలాంటి అఘాయిత్యం మాటలన్నారంటే నన్ను చంపు కున్నట్టే. ప్రాణాధుని మనస్సు తెల్సుకోలేని వాడవు మహా పశ్చాత్తాపవంతుడవుంటావే. పైగా (నవ్వు) యీ పాప పరిహారార్థం యీ పండొకటి నా చేత తినాలి. (తినిపించును.)

స్వా:- (నవ్వుతూ] పురుషుడెంత ప్రతాపవంతుడైనా పత్నిణయినిముందు వచ్చి దర్భ కర్రే.

శాం:- (చప్పుడువిని) మీ శిష్యులు వస్తున్నట్టుగా వుంది. ఆలస్య మైంది వెళ్తా, (వెళ్ళబోవు చుండును.)

స్వా:- సరి వెళ్ళు రాత్రికి నేను వచ్చి దొరగారిని ఓదార్చాల్సివుంది.

శాం:- చిత్తం ఎంత అనుగ్రహం పాపం. (వెళ్లును)

(Sarma & Sastry enter with bottles)

స్వా:- *What Brothers Too Late* పురాణాలు, పూజలు చెప్పి జిహ్వ పీక్కుపోతూవుంటే ఆశ్రమంలో ఏకాంతం మరి యమయాతన (సీసా లాక్కొని త్రాగుచుండును.)

శ:- *What To Do Wine Shop* వెధవ. తన పాపును మూడు ముక్కల ముతాకు ముడుపు కట్టాడు. అక్కడకు మాస్వామి వారి గొంతు పురాణంలో పార్లాడి ఏదమ్మా స్వామి సృతిలో ఏమస్తుందని కూడ చెప్పాను.

స్వా - కొంప తీసి చెప్పావా ఏంటి. (త్రాగును)

శ:- చెప్పినా పర్వాలేదులెండి స్వామి, వాడూ మన శిష్యకోటిలో చేరినవాడే. మన ప్రభ విశ్వవ్యాప్తమౌతూంది.

శాస్త్రి:- (శర్మతో స్వామిని జూపుతూ) నీరాధ్ధాంతాలు పాడుగాను ఆదేంటి మన కీదినం ఏకాదశీ వ్రతమే

శ:- (స్వామితో చేతులు జోడించి) హే స్వామిన్ భవదీయ కటాక్షమునకు గురియైన మీ ప్రియ శిష్యపుంగవుల గతేంటి.

స్వా:- హే శిష్యా మీ దేశికోత్తములు పరిపూర్ణులు సగదా మీకు ముందు స్వగతులు. (పీరాయిచ్చును. శర్మ త్రాగుచుండును)

శా:- (ముందుకు నడచి పీఠస్థరి లక్షణాలు చిట్టిచూస్తే పగటి భాగవతం ఆశీనట్లుగా వుంది. వాగతో. ఇడకత్తిలోని పోకలాంటిది. ఏమైనా 'అపోజు' చేశానా పీకుచుకు వద్దాను. ఎన్న కర్తవ్యం

చెపుమా.(కేలు మోడ్చి) "లా ప్రాక్టీసంతయు లేదు" (అనువర్యం. చదువు చుండగా)

శి:- (శాస్త్రి వీపు చరచి, సీసా చేతికిచ్చి) ఏం గొణుగుతున్నావోయ్ బంకించంద్ బహదూర్.

స్వా:- *Shut up* పెద్ద తాగుబోతుల్లాగా.

శి:- (తూలుతు) ఏం. మేమంత టక్కరి తాగేమను కున్నావా. యీ నాణే మహా తాగాడట. Great Insult What Sastry తాగేం. తాగుతున్నాం. తాగుతాం.

స్వా:- తమాషా కల్లా అన్నానోయి. గురుడా. నిజం చెప్పాలన్నా స్తే మీరు నన్ను మించారీ పైను భవానీ కైంకర్యంలో. కాని ఒక్క విషయం. మనోగతం చేసుకున్నారంటే మీ అంత దిగ్గంతులు త్రిలోకాలు దివిటీపెట్టి వెతికినా, దొరకరనడం హాస్యోక్తి కాదు. ఏమంటే.

ఉ. తాగిన దాగవచ్చు, వెయి దాగములనైననుగాని, పేతముల్
దాగురు మాటలాడు, ముఖడంబముగల్గి త్రిదోషివోలె బల్
వాగుట, పిచ్చివానిబలె వాలకముంజెడి మూల్గుచుంటచే
దాగునె! మామకీనధన దర్ప వినాశకర ప్రిధావిభుల్.

శి:- పూర్వజ్ఞానం కల్గించినందుకు ధన్యుణ్ణి.

శా:- శిరోమణి గారూ సాయించింది Quite Right పెద్దలేమన్నారు

గీ. సీనియర్ మోష్టుపేండుల శిక్షలోన,
డ్రింకు సాగించ మన్నారు, డింభకులను
తాగినను జంట్లమేనుగా గ్రాలిజనుల
ద్యూపు సేయొచ్చు, కండ్లకు డుప్కి యిచ్చి.

స్వా:- మీ శషభిషలన్నిటికి స్వస్తి చెప్పి, నేను చెప్ప బోయే శుభవార్త వినండి.

శా:- (తూలుతు,)హాయించండి హార్

స్వా:- ప్రమోద్ మాల పిల్లతో మద్రాసుకు పట్టి, శ్రీవల్లభుడుచింతా క్రాంతుడై మంచంపై ఉల్టా.

శ;- [తూలుతు లేచి) వహ్వా. వహ్వా. ఇక మన శాషులు పలామణి.

శా;- [గ్లాసులో సారా యిస్తూ] ఒక్క షుక్క వేసి మరీవిశేషాలు చెప్పండి స్వామిజీ.

శ;- హాలో శిష్యం. మనకూడా ఒక్కషుక్క షురుక్కుమనిపించు షలాం షేష్టాం. [సలాం చేయును.]

శా:- O. K. కృష్ణార్పణమస్తు (త్రాగి శర్మకిచ్చును)

స్వా:- ఇలా తూలి తందనాలాడరంటే గోల్డెఛాన్సు పోతే దొరకదు. మీ యిష్టం.

శ:- శలవియ్యండి. (శాస్త్రితో) క్వైట్ గా కూర్చో వెర్రాయికురాస్త్రి.

స్వా:- ప్రమోద్ తో లేచిపోయిన ఆలేడిపిల్ల ఎవరైయుండును.

శ:- (యోజించి) I See ఆరోజు రంగాపురం పొలాల్లో పట్టుకున్న పడుచుకావచ్చు.

శా:- Right తప్పక అదే ఐవుండాలి.

స్వా:- ఆ కథేంటోయి.

శ:- యీమధ్య మేమొక పిల్లపైబడితే ప్రమోద్ విడిపించి నాచేతి సీసాతో ఒక దెబ్బకూడ తిన్నాడు

శా:- ఆ దెబ్బతో అతని పని కూసిందను కున్నాము.

స్వా:- ఓహో తప్పక అదేపిల్ల......అంత సుందరాంగియా?

శ.- Yes అది కడజాతిదైనా కనకంపు బొమ్మ.

ఉ॥ చల్లనివెన్నెలం గురియు, చందురునిన్ హసియించుగాదె, యా
పల్లవపాణి మోము, మొనవారి గిరాటులువేయు గుబ్బియల్
వెల్లర మానసంబులను, యిబ్బిలు పాతరలాడునట్టి యు
త్పల్లములైన కన్నుఁగవ పోసిన బంగరు బొమ్మఁనాఁదగుఁ.

స్వా:- కనకంపు బొమ్మకై కన్నతండ్రికంటె ఎక్కువగా పెంచిన, అన్న నన్యాయం చేశాడన్నమాట.

శ:- అన్యాయం వంటి. తమ్ముని వియోగంలో, విషాదగీతా లాలాపిస్తున్నాటడ.

శా:- పాపం ముసలితనంలో కుసుమరోగం పుట్టినట్లుందే.

స్వా:- కాని యిదంతా మన మేలుకే. Best Opportunity దొరికింది.

శ:- అదేంటో అనుమానం లేకుండా అన్వయించండి స్వామి.

స్వా:- ఏముందోయి శ్రీవల్లభుని ప్రౌఢార్భటానికి వెళ్ళి కాలచక్రంలో అతని బుర్రను గిర్రున తిప్పితినా, చేతినిండాడబ్బు పొట్టనిండా పెగ్గు దీన్నే అంటారు Politic దెబ్బ.

శ;- భేష్ ఏముంది సోఫీ మీకు ఖర్పిష్టకి అయినా యిచ్చాను గాదు యిస్తేనా, ముల్లోకాలను ముగుదా చేసి ముప్పయిఆరు సముద్రాలలో ముంచేవారు బాబూ.

శా:- భేష్ కాళిదాసు కంటె కమ్మగా వర్ణించావ్రోయి. (నవ్వును)

శ;- నవ్వితే నవ్వేవు గాని యింగ్లీషులో నవ్వకు, ఏక్సొచర్తారంతా.

స్వా:- ఇక యీలోట్లాఖట్లీ మాటల్లో పనిగాదు. కర్తవ్యానికి కడంగాలి ఆగూడు పురాని ఇంతా తెర్వాత చేస్తా. ముకం న్యాయహోరాల సమయమైంది. పెద్దాం. (స్వామి వెళ్ళును)

శా:- (వెళ్తు, అస్మదీయులు కూడా నిష్క్రమించుచున్నారు.

శ:- (వెళ్ళుతూ విచారంగా)

గీ. మూడు నాళ్ళ ముచ్చటయైన పాడు జగతి
నట్టి వలకాంకలంపాగు అన్నుడాసి
వదన మధు పీకరంబుల వడయ శక్ర
ప్రియమున్ బుచ్చు నాబోటి పందయున్నె?

— ♦ మొదటి రంగం సమాప్తం ♦ —

ద్వితీయాంకం — రెండవరంగం

(శ్రీవల్లభుడు యింటిలో కుర్చీపై కూర్చుని)

ఆహా! ఏమి యీ కాల వైపరీత్యము.

సీ. నాజూకు పేరున నష్టేటఁ బెట్టెను
మనభారతీయ సమ్మార్ధవంబుఁ
ఆటల పేరిట నాడంగులను జేసె
నప్రతిహత వీరులైన బలులఁ
విద్యల పేర నవిద్యలఁ బ్రబలించెఁ
విద్యామహోద్యాన వీథులందు
ధర్మంబు పేరిట దగ్ధంబు గావించెఁ
వర్ణాశ్రమంబులు వఱలు భువిని

గీ. దిక్కు మాలిన భారత దివ్యభూమి
ఇంక నెన్నెన్ని ముక్కల నీనునొక్కొ!
మరిడి జాడ్యంబు పాశ్చాత్య మమతవల్ల
తలఁచినఁ గొలంది గుండెలు తఱగిపోవు.

[యోచించి] కాదు కాదు నాతమ్ముని మరచుట మాత్రం మహాదుర్లభం వాడు కామవ్యామోహంలో జిక్కి నన్ను మరచి పోవచ్చు యిలాంటి అఘాయిత్యాలు జరుగుతాయనే మా పూర్వులు సంస్కృతాంధ్రాల తోనే చదువు చాలించి పెద్దవాళ్ళ భయభక్తుల్లో వుండి డబ్బు పేరు ప్రతిష్ఠ సంపాదించ గలిగారు. (యోచించి) నిజం పారమార్థిక దృష్టితో చూస్తే మనుష్యులంతా సమానులే. కాని సంసారం సక్రమ పద్ధతిలో సాగించడానికనే గాబోలు మన పెద్దలు వర్ణాశ్రమ ధర్మాలు అమలులో పెట్టారు. నా తమ్ముని విషయంలో నా మట్టుకు సరిపడినా సంఘం వూరుకుంటుందా పరమార్థ సమభావ సంచారం సాగిస్తా నంటే ఏపనీ సవ్యంగా వ్యామోహంతో ప్రతిఫలాపేక్షతో చేయమా. మన నవనాగరికులవలె అలకచీరితనంతో దేవాన్నే మరచి తేసె

బూసిన కత్తులవలె అబద్ధాలకు అధి దేవతలై చరించరు. (చిరాకుగా) యీ సిద్ధాంతాలతో నాకేంపని నా మనస్సు నా చేతులో లేనప్పుడు

ఉ॥ మాతనుఁ బిత్రుఁ బాసితిని మానినియా కడుమాటకారి నా
చేతము సమ్మదించదట చింతలుబాపి మదీయవంశ ప్ర
ఖ్యాతిని నేలనొక్క కసిగందయినన్ గలుగంగ లేదు దు
ర్నీతిని బోయె సోదరుఁడు రిక్తుఁడనైతిని విశ్వభంగులన్.

(కనుమూసి కుర్చీపై వ్రాలును)

—: స్వామి ప్రవేశం :—

(తనలో) భలే సంకల్పశుద్ధంటే నాది. అనుకున్నదల్లా అర్థించ కుండానే అమృతమట్టు అబ్బుతూవుంది. అదే మన్లో ఉన్న తమాషా (యోజించి) అవును ప్రమోదే నాఆనందాల కడ్డంకి నాకాంతంగూడ అతని వల్లనే అప్పుడప్పుడు చివికి పోతూ వుండేది. దైవానుగ్రహంవల్ల అతను కాస్తా అంటరాని పిల్లతో అంతర్ధానమైనాడు. ఇప్పుడు నా కార్యం సాధించడానికి మంచి అదను. (శ్రీవల్లభుని చేరగా అతను లేచును)

శ్రీ:- నమస్తే స్వామీజీ! దయచేయండి (ఆసనం జూపును.)

స్వా:- కామితార్థఫలసిద్ధిరస్తు (కూర్చుండును)

శ్రీ:- స్వామివారి రాకవల్ల దాసునిగృహం పవిత్రమైంది.

స్వా:- (నవ్వుచు) ఆపరమశివుని ఆజ్ఞ. మాబోటి పెద్దలెచ్చటనున్నను పరిసరప్రాంతములన్నియు పవిత్రములే.

శ్రీ:- తమబోటి మహాపురుషు లుండుటవల్లనే యీ పాడులోకం కొంతవరకైనా ధర్మాన్ని నిలబెట్టుకో గలుగుతున్నది.

స్వా:- నిజము వచించితివి. అట్లుగాని నాఁడువిశ్వ ప్రళయం సిద్ధం. మాదృసులు ధర్మమును ప్రతిపాదింతురు. మీబోటి అధికారులు దానిని పాలింతురు

శ్రీ:- ఇదంతా విన్నాచలువ.

స్వా:- ఇదేమి యీ రోజున నీ ముఖారవిందమేమో శోభ తగ్గినదే.

శ్రీ:- అయ్యా మీరు దివ్యజ్ఞానులు, త్రికాలవేదులు, మీకు తెలియని విషయమేముండును.

స్వా:- (కన్నులుమూసి) ఓహో తెలిసినది. ఇదియా సంగతి దుర్మార్గము, దూష్యము, కలిమాయ నీ సోదరుడెంతో సీలము కలవాడను కొంటిని. ఇంతకు ముందే మాకు విన్నవించు కొనిన మేము శ్రీముఖమున శలవిచ్చి నిల్పియుండువారమే.

శ్రీ:- స్వామీ, నిజముగా ప్రమోదుడు శీలం కలవాడే. నామాటకు గీటుదాటేవాడుకాడు. కాబట్టి యింతకు తెగిస్తాడని కలనైన దలఁప లేకపోతిని.

స్వా:- అటులైన యీ అపభ్రంశము జరుగుటకు కారణమేమి?

శ్రీ:- అయ్యా మేమీ మధ్య అతని వివాహం స్థిరపరచి తెలుపగా నిరాకరించెను. దానిపై నేను కఠినముగా మందలించితిని. ఇంతేకారణం.

స్వా:- ఇంతమాత్రమునకే పెద్దలను పెరటి బచ్చలకూరగా జేసెనా ఇదంతయు ఆధునిక విద్యా సంస్కృతియన్నమాట

గీ॥ విద్దియలనేర్చిన కొలంది బుద్ధిసున్న
రద్దిపాలగుఁ వంశ మర్యాదలన్ని
యిద్ధమతులను సేయని దిదియెవిద్య!
విశ్వమయుఁజూవు రథ్యయేవిద్యగాక.

శ్రీ:- ముందు కర్తవ్యమేమీ పాలుపోవటం లేదు. ప్రమోద్ లేని నాజీవితం... ... ...

స్వా:- ఏమీ యింకను ప్రమోద్పై మమత వీడలేదన్నమాట.

గీ. కామలోలుఁడైనట్టి యాకాముకునకుఁ

కుళ్ళిపోయిన వ్రేలుపై గూర్మిడక్కు-
నటికి వేయుట మేలౌను నరున కెపుడు.

శ్రీ:- నిజం సెలవిచ్చారు. కాని నేనీ ప్రపంచంలో ఏకాకిని.

గీ. మొగ్గ ప్రాయము నుండి ప్రమాద సాకి
సంతు లేక మోడ్వారిన స్వాంత లతికc
బల్లవింపగc జేసి నేబ్రతుకు చుంటి
నింక మనుజట్లు నాడెనన్నినడిc వ.

స్వా:- (విచారంతో) ఆహా నీవిషయము షూమనస్సునకు తట్టినపుడెల్ల హృదయచ్ఛిద్రము కేర్పడుచున్నవి. (యోజించి) సరి మంచిది ధర్మసూత్రములు కొన్ని అతని పునః ప్రవేశమునకు కొంత సాయముగా నున్నవి.

శ్రీ; [హర్షంతో] స్వామీ బ్రతికితిని ధర్మశాస్త్రము లంగీకరించిన తరువాత ఇక నేనీ సంఘానికి భయపడవల్సిన పని లేదు.

గీ॥ ధర్మములు పోతపోసి యీ ధరణిపంపు
మిమ్ముబోలు మహాత్ముల దిమ్మకోటి
తనదు ధ్యానసుధారస హృద్విశిష్టిమc గూర్చ
దుస్సహక్లేశ కీలిత దూరమునందు

స్వా:- ఓచ్ఛివాడా మేము తలచిన ధర్మశాస్త్రము లేల కాని......
శ్రీ:- నిస్సందేహముగా శెలవియ్యండి మహాత్మా.
స్వా:- ప్రమాదకర మారుడా ఛండాలిసి వీడిచ్చినదే కదా మేము తీర్థాదులచేత వానిని పరిశుద్ధాత్ముని జేయుదు.
శ్రీ:- (దుఃఖముతో) అయ్యో ఆదేయిప్పుడొచ్చిన సంకటం నామాటకే పెడచెవిని బెట్టిన నాకు యితరులకు సాధ్యపడటం ఆకాశకుసుమ మనుకుంటాను.

స్వా:- [నవ్వి] శ్రీవల్లభా ఇటువంటి మానవుము ఎంత ధైర్యహీనుడ వైతివి. యీ మాత్రమునకే యింత విచారమా

శ్రీ;- (ఆశతో) స్వామీ. (లేచి) నా ఆశాజ్యోతులు మీారే
"అన్యధా శరణంనాస్తి"

స్వా;- వత్సా విచారపడకుము సర్వముమాకర్పించిన శిష్యుని కాపా
డుట మాధర్మము ధైర్యము వహింపుము మేము స్వయముగా
వెళ్లి పని సాధించెదము.

శ్రీ;- ధన్యుడను తాము దలచిన కానిపని లేదు.

స్వా;- యీమాత్రపు పనికి మా శిష్యులు చాలుదురు. కాని యిక
మేము స్వయముగా వెళ్లిన అసాధ్యమనునదియుండునా.

శ్రీ;- దేవరవారు సంకల్పమాత్రంలో రప్పించ గలరని నాకుమాత్రం
తెలియదా స్వామీ..

స్వా;- [నవ్వి] నిజము వచించితివి గాని

గీ॥ అల్ప కార్యానికై నిల నగ్గిసేయు
యోగ శక్తినిఁ బనుచుట యోగ్యమగునె?
యూరపిచ్చుక పైని బ్రయోగ బడు
ననుచితముగాదె బ్రహ్మాస్త్రమఐయ మాకు.

శ్రీ;- అవును నిజం సెలవిచ్చారు

స్వా:- ఇదే నా శిష్యులు వచ్చుచున్నారు (శిష్యులు ప్రవేశించారు)
(శిష్యులతో] యీా జమీాందారుని తమ్ముడు ఖర్మఖండాలుడై
వెళ్ళెను మనమాతనిని తోడి తేవలయును.

శ:- చిత్తం. యీామాతానికే తాము విజయం చేయవలెనా.

స్వా:- సత్యమే కాని శ్రీవల్లభుడు మాప్రియభక్తుడు. మేము స్వయ
ముగా విజయము చేయనిది మాస్వాంతమునకు శాంతి యుం
డదు. కాబట్టి "కింకర్తవ్యతామూఢులు" కాకుడు. (లేచి)
మాకైభక్తులు వేచి యుందురు. మేము పోయి వచ్చెదము.
(వెళ్ళును.)

శ:- (ముందుకు నడచి శాస్త్రితో) చూచాపోయి మనవాడి బుర్రి ఒక్క ముక్కాయింపిచ్చి వెళ్లాడు.

శా:- What "కింకర్తవ్యతా మూఢులన్నా" డేంటి.

శ:- (నవ్వుచు) అనగా ఖర్చుల క్రింద డబ్బు లాగమన్న మాట.

శా:- I See నీవు మాత్రం సామాన్యుడివిగావా. వెంటనే గ్రహించావు. అందుకే. "తెలివికరి గామ్మా సాలెకరవమ్మా" అన్నాడొక బుద్ధితక్కువ పెద్దమనిషి పూర్వం.

శ:- [శ్రీవల్లభునితో] దొరగారూ ప్రీమోద మనూరు వెళ్ళడున్నాడని మీయూహ.

శ్రీ: తప్పక మద్రాసులోనే యుంటాడని నా అనుమానం.

శా:- అబ్బో. మద్రాసే ఎన్నాళ్ళుండి ఎన్ని తంటాలు పడాల్సొస్తుందో.

శ:- అసుగారి జమీందారు గారి పనికంటె ఎక్కువేముందోయి మనకు వారి శ్రేయస్సే మన శ్రేయము.

శా:- అంతే ఎంకొచ్చి డబ్బుకే వచ్చింది ప్రమాదం.

శ్రీ:- అయ్యా డబ్బుకేం లెండి. నా తమ్ముడు నాకు దక్కితే చాలు,

శ:- శాస్త్రీ నాలుగైదు వందలైనా కావాల్సివుంటుందా.

శా:- ఈ అమాత్రమయినా లేకుండా వెళ్ళితే అక్కడ మన కెవ్వరు దిక్కు. ఎన్నాళ్ళుండాల్సొస్తుందో ఎంత కథ వుందో.

శ్రీ:- డబ్బు విషయంలో కలత పెట్టుకోకండి. మీకు కావాల్సిన డబ్బు యీ పూటనే మీ మఠానికి పంపించి వేస్తాను.

శ:- చిత్తం మీ డబ్బుముట్టడమే తడవు ప్రయాణానికి సిద్ధంగా వుంటాము. (అంతా వెళ్ళుదురు.)

ద్వితీయాంకం సమాప్తం.

కల్యాణి



★

తృతీయాంకము

(ప్రథమరంగం)

(మద్రాసులో ఒకయింటియందు బల్లపై టీకప్పులు పెట్టియుండును. ప్రమోద్ నెక్‌టై కట్టుకొనుచుండును కల్యాణి టీ తెచ్చి బల్లపై పెట్టును మాధవుడు కూర్చుండి వేరొకబల్లపై వ్రాయుచుండగా తెర లేచును)

ప్ర:- కల్యాణీ, పాఠం చెప్పి త్వరగా ఆఫీసు కెళ్ళాలి పుస్తకం తెరు.

క:- (పుస్తకం విప్పి) యీ తెనుగుపాఠంలో సంస్కృత శ్లోకాలెందు కండీ.

మా:- ఆ సమయానుకూలంగా సంస్కృతం కూడ వుదహరణ రూపంగా వస్తుంది. ఫర్వాలేదు. చదువు.

క:- 'ప్రియా ముఖం కింపురుషశ్చ చుంబ' అంటే ఏమిటండీ.

ప్ర:- అనగా ప్రియురాలిని ఎవడో చుంబనం చేశాడట(నవ్వు)

క:- అబ్బా తేలిక మాటలలో చెప్పరుగద. నవ్వాటమేగాని

మా:- నా మొహం నీ మొహం ఇంకా ఎలా చెప్పేది. విను నీలాటిపిల్లను నాలాటి వాడు యిలా (ముద్దుపెట్టుకొనబోవ)

క:- (చేయి అడ్డంపెట్టి)అబ్బే బలే గురువుగారు దొరికారు. నాఅదృష్టం కొద్దీ వేళాపాళా ఏమీ అక్కరలేదు. సరసాలకు (చిరునవ్వు)

మా:- నాదేం తప్పు శిష్యురాలర్థం చేసుకోలేనప్పుడు గ్రాహ్యమయ్యేటట్లు చేసిచూపించిన వాడేగురుడు. దీన్నే డైరక్టుమెథడంటారు

క:- అవును వడతులకు పాఠాలు చెప్పనుంటే మీకు ఫీజు కూడా అక్కరలేనట్టుందే.

వ్రీ;- అప్పను చెప్పే నాలుగుముక్కలు సరీఘా టంకం పొడిలాగ అతుక్కుపోవాలి ఫీజిచ్చినా వకటే మెచ్చినా వకటే జన్మంత తలచుకొంటారు.

క;- ఓ దేవుడా అలాగైతే నాకీలాంటి చదువొద్దు.

ప్ర;- నీవు జెప్పనక్కా నాకు (Time) లేదు త్వరగా టీ యివ్వు.

క;- (టీ కల్పు చుండును.)

ప్ర;- ఏం రాస్తున్నావోయి మాధవ్ బడికి వేళకాలా.

మా:- ఇండియా మేప్ వ్రాస్తున్నానండీ.

ప్ర;- ఏదీ చూపు. (దగ్గరకు పోయి చూచుచుండగా కల్యాణి వచ్చును)

ప్ర-; ఇందులో మన యిల్లెక్కడవుందో చూపు.

మా;- ఇదిగో (అందరు నవ్వెదురు.)

క:- (అమాయికంగా) లండన్ ఎక్కడుందో చూపు.

ప్ర;- (నవ్వును)

క:- (సిగ్గుతో తలవాల్చును)

ప్ర;- కోపంవచ్చిందా ఏంటి కొంపదీసి. (మీద చేయి వేయును)

క;- (చేయితీసి) ఇక మీ తెరువు రాకూడదు. నేనేదన్నా నవ్వే.

ప్ర;- అంటే నీకు మనిషికి వచ్చినంత కోపం వస్తుందిగాని ఇండియాలో లండ నెలా వుంటుంది.

క:- ఎక్కడ తగలడ్తుందో నాకేం తెలుసు.

ప్ర:- తెలియకుంటే తెల్సుకోవాలి.

క:- మీరు తెల్పితేగా నవ్వడమే కాని.

ప్ర:- అయితే అదీ నా తప్పేనా.

క—: ఒక తప్పేమిటి తప్పున్నరకూడ కాబట్టి మా ధర్మశాస్త్ర ప్రకారంగా యీ తప్పుక్రింద యీ వేడి వేడి కప్పు టీ త్రాగాలి (అని కూర్చోబెట్టి టీ ఇచ్చును)

ప్ర'- (కొద్దిగా చప్పరించి) షుగర్ ఎక్కువేశావు కాబట్టి మా లా ప్రకారం నీ కొక కప్పు శిక్ష. (మరి ఒక కప్పు కల్యాణికిచ్చును)

మా:- భేష్ మా మేష్టారు యిలాటి శిక్షలువేస్తే చెప్పినట్లల్లా వినే వాళ్ళం. (ఎగురుతూ పాట.)

పాట—వే వేడి కప్పు టీ త్రాగండి మీకు శిక్ష యిదే
పాఠమంత వప్పజెప్పి పరుగు తీసి వచ్చెదను
బీచి కెళ్ళవలెకా మీరు బీ రెడీ.
(పుస్తకములతో వెళ్ళును.)

ప్ర:- మాధవుడు బలే చలాకీ కుర్రాడు. పెళ్లాం, చెప్పులకు పిడకలు కట్టేరకం.

కల్యా:-అవును మీరు నాకు కట్టినలాగా (నవ్వు)

ప్ర:- (లేచి) యిక నేవెళ్తా. ఆఫీసు వేళయింది.

కల్యా'-(విచారంతో) మీరు వెళతానంటే ఈరోజున నేదో భయంగా వుందే.

ప్ర;- వెర్రిదానా ఎందుకీభయం, వంటచేసి పాఠం నల్లేస్తూ కూర్చో. త్వరగా నేపనితీర్చుకునివస్తా .(వెళ్ళును)

కల్యా:-(దీనంగా) నా దిగులుకు కారణ మే.ముండొచ్చు

గీ॥ నాకునం బేల? అశ్వయానంబు సేయు
కారణము లేక కార్యంబు కలుగ(గలదె?
అస్మదీయాప్తులకు నెట్టి అప్రియంబొ!
కాక నాకరిష్టంబేమి కలుగునొక్కొ!

ఎట్లయితే సేం, నేనేమి చేయుగలను. ఆ దేవుని దయవల్ల మా ఆనందానికి ఆటంకంరాకుండచేసరి

డ్రైవర్:- (ప్రవేశం) ఎవ్వరు ఇంట్లోవ్రుండింది, అమ్మాళ్
కల్యా:- యేం, ఎవరు బాబూ
డ్రై:- మీ పేరుదా కల్యాణి అమ్మాళ్
కల్యా:- అవును ఎందుకు
డ్రై;- (ప్రక్కకుజూచి) రండీ సార్, ఇదే వ్రుండింది
శర్మ;- [ప్రవేశం] అమ్మా తొందరగారండి, కారుతీసుకొచ్చాం
కల్యా;-[ఆదుర్దాతో] ఎందుకు బాబూ
శర్మ;- ఏంచెప్పేదితల్లీ, ప్రమోద్ కుమారుడు మా ఆఫీసుముందు ట్రాం దిగబోయి పడిపోయాడు.
కల్యా;-ఆఁ అయితే ఏమైంది త్వరగాజెప్పండి
శర్మ;- భయంలేదులెండి, పడగానే ట్రాం కాలుమీదగా పోయింది. కాలువిరిగిందన్నాడు డాక్టర్
కల్యా;-అయ్యో, దైవమా యిక నేనేంజేయను
శర్మ;- వినండి తొందరపడకండి. ఆయన్ని హాస్పిటాలులో వుంచారు మీ కై కలవరపడుతున్నారట మా పెద్ద యజమానిగారు కారిచ్చి మిమ్మ తొందరగా తీసుకురావలసినదిగా చెప్పారు.
కల్యా;-అయ్యో, అయితే పదండిబాబూ, (అంతా వెళ్ళను)

[స్వామి చలపతి వేషంతో సూటుతో ప్రవేశం]

చదివితి నన్ని శాస్త్రములఁ జక్కని చుక్కల కేళిఁదేలితిన్
బొందలితి నన్నిభాషలను పొందితి పెద్దల సాహచర్యమున్
వదలితి పూర్వమార్యముల వైనుఖవాని పదాబ్జసేవకై
కదలితి మేదినీప్రళయ కారణ కంకణ బద్ధహస్తునై

[నవ్వి] మన సంకల్పాలన్నీ O. K. మన politic సాగనిరోజు ప్రపంచ ప్రళయం. మనకొక్క కన్నే తక్కువగాని, అదే

వుంటే యీ పాటికి నిటలాక్షునంతవానికి నిలువనీడ లేకుండా చేసేవాడిని, (వ్యంగ్యంగా) Allright బ్రతుకనీపాపం అతనూ నాలాటి సన్యాసేగా [ఆగి] విశ్వవ్యాప్తమైన మనసత్తాను బజాయించాల్సిన పనేమీ లేదు. తెలియదన్న మొగాడెవడన్నా వున్నానంటే ప్రాక్టికల్ గా మన అస్త్రాన్ని ప్రయోగించి మరామత్ చేస్తాం, (ఏదో కాగితంపైవ్రాసి) బల్లపై పెట్టి ధ్వని వినుట నభినయించి) ఏదో (Human creature) వల్లాయిస్తున్నట్లుగా వుంది. ప్రక్క కొదిగి చూదాం తమాషా (చాటుకు పోవును)

ప్ర:- (ప్రవేశం) కల్యాణీ (3 సార్లుపిలచి) సరిపల్కకుంటే కనీసం కుల్కనైనా కుల్కు కళుకు తళుకు మనే తమాషా అయిన వస్తువొకటిస్తా. (జేబులోనుంచి హారంతీయును) ఆఁ యిదేమి చప్పుడే లేదే. (అటుచూచి) ఆఁ వంటకూడ చేయ లేదే ఎక్కడికి వెళ్ళివుంటుంది. (ఆగి) యిదేమి నాకేమో ఆందోళనగా వుంది. ఎక్కడికి వెళ్ళేది కాదు. ప్రక్కయింటికేమైనా వెళ్ళిందేమో (ప్రక్కకుచూచి) చలపతిగారూ మావాళ్ళెక్కడికెళ్ళారో మీ కేమైనా తెల్సునా.

చల:- (ప్రవేశించి) ఏమో సార్ ఆఁ నేను బజారునుంచి వచ్చేసరికి మాత్రం ఆమె బ్రదర్ తో కూడ ఒక కారులో కూర్చునివుంది రెప్పపాటలో కారు కదలి మాయమైంది.

ప్ర:- (ఆశ్చర్యం) కారా ఎక్కడికారు.

చ:- ఎక్కడిదో నాకు తెలియదండీ సార్ (m a new Commer)

ప్ర:- కారులో యింకెవరైనా వున్నారా.

చ:- (Yes) ఒక డ్రైవరు ఒక జంటిల్ మన్ కూడా వున్నారు.

ప్ర:- ఎవరో ఎక్కడికో మీరు విచారించారా.

చ:- (No Sir) మీ వారితోనే నే నెన్నడు మాట్లాడలేదు. అందుకుతోడు ఆ పెద్దమనిషి రోజూ వచ్చేవాడేనై.

ప్ర;- ఆం రోజూ వచ్చేవాడే.

చ:- (Yes Sir) నేను వచ్చిన నెలరోజులనుండి వస్తూపోతూ వున్నాడు.

ప్ర:- ఏ (Time) లో

చ;- మీరు ఆఫీసుకు వెళ్ళేసమయాల్లోనే అనుకుంటాను.

ప్ర;- నే నింట్లోవుండగా ఎన్నడైనా వచ్చాడా.

చ:- ఏమోసార్ నే నెప్పుడూ గమనింపలేదు.

ప్ర;- ఎప్పుడూ నాతో అన్నారుకారే.

చ;- నాకేం అవసరం సార్. మీ Friend డో relation నో అనుకున్నాను ... అయితే ఎవరైయుండవచ్చు అమాయఽమారి.

ప్ర;- (విసుగ్గా) నాకేమీ తెలియదు.

చ;- హరిహరీ పట్టి బూటక ప్రపంచం ఛీ.

ప్ర;- ఛీ అంతా మోసం,

చ;- ఆడదాని బుద్ధిమంచిది కావాలిగాని ... ...

ప్ర:- (తీక్షణంగా, ఉన్. (చలపతి కన్నుగీటుచు వెళ్ళును) (యోజించి) (Never) అలాటి దెన్నటికి జరుగదు. నా కల్యాణి నాకై ప్రాణాలైనా సమర్పించేటంతటి సుగుణశీల. ఎప్పుడైనా ఏవిషయంలో నైనా ఆవిడ సీలంలో నా కాసం తైనా నలుసు కనపడలేదు... నేను నమ్మను. అంతా మోసం అదెన్నటికి కాదు కానేరదు. [నవ్వుస్తూ] నాకేమీ పాలు బోవటం లేదే. [బల్లమీది కాగితంచూచి తీసి వణుకుతున్న చేతులతో చదువును.]

" అయ్యా, మీతో లేచిరాకముందే నేనొక వ్యక్తిని ప్రేమించాను, కాని నా దురదృష్టంవశాత్తు వారి దర్శనం మళ్ళీకానందున గత్యంతరం లేక మీతో లేచి వచ్చాను. నా అదృష్టవశాత్తు తిరిగి నా ప్రేమమూర్తి దర్శనభాగ్యం లభించుటచేత వారి ఆజ్ఞానుసారం

వారి ననుసరింపక తప్పిందిగాదు. మీరు నవనాగరికులు కాబట్టి వేరే విధంగా భావించి విచారపడరనే ఆసిస్తున్నాను.''

ఇట్లు, కల్యాణి

(వణకుతూ కాగితం చించి నేలకుకొట్టి) ప్రేమమూర్తట... దర్శనభాగ్యమట... తెలివిహీనుణ్ణి... ప్రథమంలో నమ్మలేక పోయాను. (క్రోధంతో) ఛండాలిని, రాక్షసి, నన్నునమ్మించి సర్వనాశనం చేసింది. దాన్ని నిలువునా కాల్చివేసినా పాపం లేదు. ఓ మాయలాడీ, ఛీ! పవిత్రమైన నా హృదయాన్ని భగ్నపరచావు. నన్ను ప్రపంచానికి ముఖం చూపకుండా చేశావు.

సీ॥ ఆత్మసాక్షిగ నాదు అర్థాంగివనినమ్మి
అవమాన జలధిలో నదరిపడితి
ప్రణయ జీవితమునే ప్రత్యగ్రమనియెంచి
లోకంబువకు గాములోభినైతి
ప్రాణప్రదంబుగాఁ భావించినట్టి నా
అగ్రజు కోపాగ్ని నబయునైతి
గౌనములు లెక్కించి, కులమును కడద్రోసి
సంఘనూరుండనై సమసిపోతి

గీ॥ ఇనుపగజ్జెలతల్లికి ఈర్ష్యతోలఁగ
నాదు ప్రేమైక తంత్రీ నినాదమణఁగ
అంశవిస్రంభ న్యాయంబు ననుకరించి
కాళ్లు కన్నులు లేని బికారినైతి.

[దుఃఖంతో] ఆహా, తానొకటి తలంచిన దైవమొకటి తలచు ననుట వాస్తవం. ఇంకనేను దేనికై బ్రతికేది. యీ మాయప్రపంచంలో, అంతావట్టి ఇంద్రజాలం... (నవ్వి) నేను బ్రతికివున్నాననే మీ భావం. కాదుకాదు. నా హృదయము మేది. నన్ను జూచి జాలి

పడుతున్నారా. పాపం మీరంతా పిచ్చివాళ్లే. తాడునుజూచి పామని భ్రమిస్తున్నారు. ఎండమావులనుజూచి నీళ్ళని చెడిపోతున్నారు. [వెర్రిగా] నన్నుజూచి వెక్కిరిస్తున్నారా, నన్ను వేధించారంటే అందరిని హతమారుస్తాను. నేనెక్కడ పోతే మీకేం ఎవడబ్బసొమ్మన్నా తిన్నానా, నాయిష్టం [కండ్లుమూసి తెరచి, చేతులతో] దైవమా నీవేశరణు ఎందరినిదూరితే యేంప్రయోజనం ఇదంతా నాఖర్మ నాకెట్లయినా విచారంలేదు. నేను ఏకాకిని నాకు ప్రపంచమేలేదు. నీవే నా సర్వస్వం.

మ॥ చచ్చిన మానవుల్ నినుఁ బ్రసన్నుఁగ జేసికొనంగలారె! నా
అచ్ఛపు గాలిమేడలకు నగ్గిని బెట్టిన ప్రేమమూర్తి! యీ
కృచ్ఛపు దేహముండు వరకిమ్మహి నిన్ను ధృతింభజించి, యీ
పిచ్చి ప్రపంచమందుఁగల పీడలు గ్రాలని చోటి కేగెదన్.

(ప్రమోద్ వెళ్ళును, చలపతి ప్రవేశించును)

Certainly నా వ్యూహాలు తెలిసిన అభిమన్యుడు కాస్తా అంతరించాడు. కొంతైనా తెల్సుకునే వాళ్లుంటేనేతప్ప మనకు గౌరవం వుండదు. (వచారుచేస్తూ) పాపం ప్రమోదుడు మన గుగ్గిలంపొగకు గిజబిజై తనలో తాను తందనాలా! చచ్చుపిచ్చిరామన్నై పోయాడు. లక్షణాల్చూస్తే ఇంటికి వెళ్లేరకంగా లేదు. మనకేం మనపూచీఅయితే తీరింది. (విని) మళ్ళీఏదో పాచికీనుగ ఫిరాయిస్తున్నట్టుగా వుంది; (gess) (మాధవుడు ప్రవేశం) అక్కా అక్కా, ఈవేళ మా పంతులుగారు స్కూలుకురాలేదు. అందుకేవచ్చాను. త్వరగా బీచికి వెళుదాం. (పుస్తకాలు బల్లమీదపెట్టి) అమ్మ దొంగటక్కు చేస్తున్నావు. మాటాడవు. (వెదికి) ఈ అక్కలేదే ఎక్కడికి వెళ్ళేదికాదు (ప్రక్కకుజూచి) చలపతిగారూ మా అక్కలేదే?

(చలపతి ప్రవేశించి) ఏమిటబ్బాయి

మాధ:- మాఅక్క ఎటువెళ్లిందో మీరు చూచారాబాబూ?

చల;- ఇంకెక్కడక్క. ఇంకోవుషారైనబావతో వుడాయించింది.

మాధ;-ఇంకో బావెవరు?

చల;-నీబావనీకు తెలుసు నాకేం తెలుసునోయి నాగన్నా

మాధ;-అయితే ఎప్పుడొస్తుంది

చల;-ఇంకేంవస్తుంది. కంటికి నీళ్లురావల్సిందే.

మాధ;-(యేడుస్తూ) ఆఁ నన్ను వదలేసి వెళ్లిందా

చల:-నీవెందుకు చంకలోపిల్లాలె

మాధ:-మగి మాబావో

చల:- ఎక్కడిబావ, అతనువచ్చి అంతా తెలుసుకుని అల్లావాలా అయి
అడివిపట్టాడు.

మాధ;-ఎందుకు ?

చల:- పిచ్చిపుల్లాయి ఎందుకేంటి. ఎత్తుకు తింటానికి పైగా యింట్లో
సామానంతా నాకిచ్చిపోయాడు

మాధ.-నా బంతులుకూడనా?

చల:-అన్నీ ఇచ్చాడు ఇంకా నీవాట్టేవాగకు కాలికిబుద్ధిచెప్పు

మాధ:-అయ్యో! ఇప్పుడేంచేసేది నాకెవరుదిక్కు, ఆకలేస్తుంది అన్న
మెవరు పెడ్తారు. [ఆగి] మా అక్క నన్ను వదలి ఒక్క గడీ
యైనా వుండేదికాదు. ఇందేదోమోసం జరిగింది. ఓ దేవుడా
నా అక్కలేకుండా నేనెలా బ్రతికేది. నాకేం తోచటంలేదు
అక్కా అక్కా నీవెక్కడున్నావు. నన్ను మరచిపోయావా?
[కూలబడి]

గీ॥ అమ్మ నాన్నను విడనాడి, అక్కపైన
అన్నియాసలు నిలపిన నన్నువిడచి
ఎటులఁబోగలైనోఁ తోచ దేమిసేతు!
జెట్టుపై నెక్కి చేతులు పట్టువదలె.

చ:- ఏడ్చావులె యిది నీ అబ్బగారిల్లనుకున్నావా. వద లేకుంటే
పింగాణి మోత మోయిస్తాను. పింజారీ వెధవ (మాధవును

గెంటును) నేటి కారుమూసాలనుండి మాయ బ్రహ్మీయ గాండ్లతో వెదకించి యీ పిచ్చి బాపని పత్తాలీసేవరకు నా తల్లప్రాణం తోకలో దూరింది. ఎలా గైతేనేం తుదకీ నాటికి యీ నాటకం జయప్రదంగా సాగించాను. యీ పాటికి మా వాళ్ళు కల్యాణిని రహస్యస్థానంలో భరతం పట్టిస్తూవుంటారు. ఇక మా మఠానికెళ్ళి పడుచువాళ్ళకు పిల్లలను ముసిలివాళ్ళకు కపాలమోక్షం ఇప్పిస్తాను. (వెళ్ళును)

(మొదటి రంగం సమాప్తం)

తృతీయాంకము — రెండవ రంగం

(డాక్టర్ యిల్లు మంచంపై కల్యాణి)

పాట:— "బీనా" అను పాట మాదిరి

నాథా! సుగుణ సుందరా, శరధీ
ఖ్యాతమతీ పరిభూత హృదయుడై
ఏతలమేగితో, ఎంతవగచితో
ప్రాణ మాన సుమ పల్లవములనీ
పాదార్చన జేసెద, రావా? ... ... నాథా ...

(దుఃఖంతో అవును నిజంగానే, నీచురాలినే. పవిత్రమైన తన హృదయాన్ని నా కప్పగించిన పతిని, నాకై తలిదండ్రుల్ని కూడ వదలిన నా ముద్దు తమ్ముణ్ణి మోసపుచ్చిన నాకంటె నిర్భాగ్యు రాలు మరెవరుంటారు. (ఆగి) దయామయులగు డాక్టర్‌గారే సమ యానికివచ్చి ఆ దుర్మార్గుల బారినుండి తప్పించకుండా వుంటే నా గతేమయ్యేదో. యిలాంటి దుండగీళ్ళవల్ల నాబోటి అమాయక స్త్రీ లెంతమంది అవమానానికి గురి అవుతున్నారో ఆ దేవుడే ఎరుగు... యింటికా తాళం నా భర్త నన్నేమనుకున్నాడో ఎటుపోయెనో తల చిన కొద్దీ గుండె లదరిపడుతున్నాయి ... అంత రాత్రివేళ మేమొచ్చే వరకు యింటికి తాళం పడుంది దానివల్ల మావారు వూళ్లో లేనట్టుగా తోస్తుంది. ఆ తుంటరులు వారి నేటు ఆగం చేశారో హా విధీ నాకేం దారి.

సీ॥ కులమును కళఙ్కగోచి, యింటిమును విడనాడి
కామము యనుపేరఁ గ్రాలఁబడితి
ప్రణయమ్మనుగా నిలుచుఁ బావకంబనియెంచి
కాలుచున్ప్రాయము గిరవంబడితి
నాపై ముప్పలవాటు, నామైత్రి విల్లి
కలకేవిపై బానవైపె
ప్రాణప్రదంబుగా భావింపనట్టి నా
ప్రభుని గద్యమ్మిలోఁ బతితనైతి

గీ॥ పతులఁభక్తిని నానాథునాశ్రయించు
తల్లివారు నాలమ్ముని దారసిల్లు
భాగ్యమేతలకున్న తృబతిఫలమొ!
పతులఁబాసిన పతులకుఁ గతులుఁగలవె!

నా భర్తజాడలో వెళ్లిన డాక్టరుగా రింతవరకు రాకుండుట మరీ నామనస్సు తత్తరపడుచున్నది.

(డాక్టర్ ప్రవేశించును)

ఉ॥ ధర్మపతివ్రతాత్ములగు తల్లులఁ సత్యగభీర సంపదల్
నిర్మల దుగ్ధధారలను, నింపి ప్రియంబున, సుస్థిపోసి, స
త్కర్మల డోలలందునిచి, కాచిన భారతి కన్నులూరవే!
నర్మముగా సతీత్వమును నాశముచేసెడివారి జూడఁగన్.

(కల్యాణిని సమీపించి) అమ్మాయీ ఎవరో చలపతిరావు గారట మీయింటి ప్రక్కనున్న గదిలో చేరారట కలిశారు సంగతి విచారించాను

కల్యాణి-(ఆతురతతో) మావారొచ్చినారట

డాక్టరు-నే నింకెక్కడ సంకేశానికలిగి ఎంతచెప్పినా వినకుండా యిక్కడే నా పాక నిపుణాకు వెళ్లిపోయాడట మా అబ్బాయి ఎంతో సౌఖ్యం వేసి పెట్టాడట.

కల్యా:-(ఏడుస్తూ) ఆఁ ఇంక నేనెవరికోసం బ్రతికేది. నేవెళ్తా. మా వారిని వెతుకుతూ వెళ్తా. (వెర్రిగా) లేకుంటే ఎవరూ కనబడనిచోటికెళ్తా. ఏదుఃఖము లేని స్థలానికెళ్తా. (వెళ్లబోవ) (డాక్టర్ అడ్డగించును) నన్నడ్డగించకండి. అదిగో నా ప్రమోద్ పిచ్చివాడైపోతూవున్నాడు. నన్ను నిందిస్తున్నాడు, నాముఖం చూడనంటున్నాడు. క్షమించమని కాళ్లుపట్టుకుంటాను. నన్ను వెళ్ళనివ్వండి... అయ్యో నా తమ్ముడు అన్నంలేక ఆయాసపడుతున్నాడు. చినిగిన గుడ్డలతో బజారులో వస్తాడే. మాధవా! నేనుచూడలేను. (కండ్లు చేతులతో మూసుకొని పరుగెత్తబోగా డాక్టరడ్డగించగా ఆయనచేతులపై వ్రాలి స్పృహతప్పును)

డా:- కల్యాణీ... (తలనిమురుతూ)

కల్యా;-ఊఁ

డా.- నీవేమీ విచారపడకు. మీవాళ్ళతో నిన్ను కలిపేభారం నాది, ఇటుచూడు అమ్మాయి.

కల్యా:-(కన్నులు తెరచి) ఆఁ నావాళ్ళతో నన్ను కలుపుతారా?

డా;- తప్పక కలుపుతాను. ఏడ్వకు ధైర్యం తెచ్చుకో

కల్యా;-(ఏడుస్తూ) ఆమోసగాళ్లు మావారికేమైనా అపాయం కలిగించారేమో.

డా:- never అదెన్నటికి జరుగదు. ఒకవేళ మీ అబ్బాయి మీవారికి కలియకుంటే అగమైపోతాడేమో చెప్పలేను

కల్యా;-ఇక నాతమ్ముని యాస వదలుకోవల్సిందేనా· బాబూ

డా:- నీతమ్ముడుకూడ తప్పక దొరుకుతాడు

కల్యా:- ఎలాదొరకగలడు

డా:- చిన్నపిల్లవాడు ఎటువెళ్ళగలడు, ఈ పట్నంలోనే యెక్కడైనా వుండితీరాలి. వెదకిస్తాను.

కల్యా:-అలాగైతే మనమే స్వయముగా వెళ్ళి వెదుకుదాము

డా;- మంచిది నీభర్తస్వగ్రామం

కల్యా;-రాజాపురం జమీందార్లు

డా;- అక్కడ ఆయనకెవరున్నారు?

కల్యా;-అన్న వదినగారుతప్ప మరెవరూ లేరు మొన్ననే అన్నగారికి జబ్బుగావుందని కలువరిస్తున్నాడని టెలిగ్రాంవచ్చింది.

డా;- అట్లయితే తప్పక అక్కడికే వెళ్ళివుంటాడు

కల్యా;-అక్కడకే వెళ్ళివుంటారాబాబూ

డా,- అవును, తప్పక నీకెందుకీ అనుమానం యీ రోజే టెలిగ్రాం ఇచ్చి కనుక్కుంటాను

కల్యా;-అయ్యో, నేనెక్కడికో వెళ్ళానని నన్ననుమానించారేమో?

డా;- అలాంటివిదిగులేమీ పడకు, నేనన్నిటికి సమాధానపరచి చక్క బరుస్తా, అతనుమాత్రం అంత మూర్ఖుడు కాడనుకుంటాను

కల్యా:-(దుఃఖంతో) నాకై ఎంత విలపించారో పాపం

డా:- యేడ్వాకు తల్లీ, నేను స్వయముగావచ్చి నిన్నతనికి వప్పగిస్తా

కల్యా:- [తలవంచి] నేనక్కడకు రాజాలను

డా:- ఏం!

కల్యా:-(మూకీభావం)

డా:- చెప్పమ్మా, నీవు నా కూతురుతో సమానం శంకించకు

కల్యా:-వారి అన్నగారి ఇష్టంలేకుండా నన్ను...

డా;- అలాగైతే, మరీమంచిదే అంత ప్రేమగలవానిని యిక్కడికే రప్పించే యేర్పాటుచేయగలను.

కల్యా:-శతవిధాల వారికంటికెళ్ళరనుకుంటాను బాబూ

డా;. తప్పక వెళ్తాడు. ఆపత్కాలములోనైనా అన్నగారిని చూడకుండా వుండలేడు. అది సోదరప్రేమ

కల్యా;-నా కనుమానంగావుంది

డా;- సరి అక్కడ లేకున్నా మరెక్కడైనా వుండకపోడు. అతను దొరికిందాకా? నాప్రయత్నం మానను అంతవరకు నా ఇంట్లో వుండు, నా పిల్లలతోపాటు నీకేలాంటి కష్టంకలుగదు.

గీ॥ సత్యపథమున మున్నాడు సంగతములు
వాని నెదిరింపఁ సద్యశక్తి [illegible]
నిహపరంబుల, సర్వదా హేయమైన
సద్యసుఖములు కాంక్షించు జనులు నమఁడి?

కల్యాణి:-అయ్యో! వారిదేహోపేతింతిసంపి నా మానసమి చెపుతుంటే
కొంత మనశ్శాంతి కలుగుతుంటేనా.

డా:- మంచిది, వెనుదాంరా కారు సిద్ధంగా వుంది

తృతీయాంకం — సమాప్తి

కల్యాణి

చతుర్థాంకము

మొదటి రంగం

••••○○○••••

(భక్తులు కూర్చునియుందురు, స్వామి పురాణము చెప్పుచుండును)

విన్నారా బాలతపస్వియైన ఆ ప్రహ్లాదుని తండ్రియైన హిరణ్యాకశిపుడు పలుబాముల పాలుచేసెను. కాని ఆపరమ భాగవతోత్తముడు వాని నన్నిటిని తృణప్రాయముగా నెంచెను. ఆభక్తవత్సలుడైన మహావిష్ణువు ఆయిక్కట్టుల నన్నింటిని సుఖప్రదముగా చేసెను. ఓ ప్రహ్లాద నీవెంత ధన్యుడవోయి,

సీ॥ సంజకెంజాయలో జలకమాడినయట్టి
నొడలొప్పె నఃపలంపు టాలువుజేసి
అజగరంబుల కొట్లు నంబరవీధినిఁ
దారకావళియట్లు దనరెమేను
అడిదంబు ప్రేటుల నలరుదండలు, గళం
బాలింగనము జేసినట్లులోదవె;
జ్వాలనుండు నినుగని జాలువాపూఁతల
నలది కర్పూరంపు టారతిచ్చె

గీ॥ అట్టి నినుగన్న కనులు నిండారుపెరిమఁ
దాన మొనరించెఁ వేల్పుల తటినులందు
అట్టి సమయాన పుడమి నేబుట్టియున్న
దావకీనోపచారినై తపసియుందు.

(స్వామి తాత్పర్యం చెపుతూ భక్త్యావేశంతో మూర్ఛిల్లును)

శర్మ:- (మెల్లగా) భక్తులారా స్వామివారికి నమస్కరించి మీమీఇం డ్లకు వెళ్లిపొండు. స్వామివారు భక్తిపరవశులైనారు. రేపింకా మీ స్నేహితులతో వచ్చి సాధ్యమైనంత ఎక్కువ పూజా ద్రవ్యాలు కానుకలు, తెచ్చి స్వామివారిని పూజించి తరిం చండి. (సైగచేయును) మహాత్మా, తమ అంతరంగిక భక్తు లంతా మీ భక్త్యావేశానికి హడలెత్తి పరుగెత్తారు ఇక శాం తించి నేత్రాలు తెరవండి.

స్వామి:-(కన్నులు తెరచి) వత్సా భక్తియెక్కువై సుషుప్తి క్రింద మారి సారామహాసముద్రంలో సాగిపోయాను.

శా:- భలేవృల్లాఫిలిం చూపించారు మహానుభావా.

శర్మ:- ఈ దెబ్బతో మనరొట్టె నేతిలో నేయి కొట్టెలో వులట్ పలట్ అయినట్టే.

స్వా:-Yes మరేమనుకున్నారోయి. రేపీ పాటికి వూరంతా వూడి పడుతుంది మా పాదపద్మాలపై

శర్మ:- అప్పుడు కృష్ణాతరంగిణి మన కంఠనాళాలలోకి కదలిపారుతుం దన్నమాట.

స్వా:- వహ్వా To the point గా మాట్లాడావోయి

శా:- పట్టుమని పడదీసి పద్రాములు పట్టురకం వైను పడబోసినా తక్కువే ఆతనికోట్లో.

స్వా.- ఏదీ శాస్త్రీ యిదేమాటపై మత్తువదలే మహాద్రావకం మజా కాస్తచూపించు, (శాస్త్రి గ్లాసులోపోసి ఇవ్వగా) వినుగలు తినేవానికి పీనుగలు ఘనమా అన్నట్లు ఇదేంటి. ఆబుద్ధికాస్తా ఇటుపడేసి త్వరగా మీరు వూళ్ళోకెళ్ళి మనకు రావలసిన కట్నాలు, కానుకలు వసూలుచేసుకునిరండి. వచ్చిన తర్వాత అమ్మగారి ఆరాధనలో ఆనందించొచ్చుగాని(శిష్యులు వెళుదురు)

(కాంతం ప్రవేశం)

స్వా:- Hollow దయచేయండి దేవిగారు. దాసుడు సేవించడానికి సిద్ధంగా వున్నాడు. Just ఇప్పుడే dress మార్చుచు వస్తా,

విరహతాపం కలిగిస్తున్నందుకు క్షమించండి (goes)

కాం:- (స్వగతం)

ఉ॥ నాయను భోగమేవసుదు, నాదు విభుండు, దయాక్షమాత్త సం
స్థేయుఁడు, సంపదల్ దిరిసె, సిల్లులు దవ్వులఁ బారె, నక్షమహా
ప్యాయము జేయునామఱఁది, యాధృతి నెంతయు జూపి, మన్మనో
నాయకుఁడైన మామమునినన్ దనుపున్ సుమసాయకంబులన్.

ఏంచేసేది. నేనాచిన్నదాన్ని మావాళ్లో ముడోపెళ్లి వృద్ధజంబుకానికి మెడగట్టారు. డబ్బాశకి. ఏదెట్లున్నా వారికి మీసాల బిరుసుజాస్తి. పట్టి అనుమానప్పీనుగ. ఏంజేస్తాను. నాలో నేను కృశించిపోయాను. ఇంతలో దేవుడు పంపిన దేవదూతలాగా మాగురు దేవుడూడివడడం జరిగింది. అమ్మలక్కలంతా నామీద ఏదోగాలి, దూలివుందని, ఆయనగారు తీర్థంయిస్తేనే సంతానం కల్గుతుందని బలవంతపర్చారు. దానికి మావారుకూడ ఒప్పుకొని ఆజ్ఞయిచ్చారు. నేను వరుసగా ఒకవారంరోజులు వెళ్లేసరికి గురువుగారు గ్రహమై పట్టారు. వీడమ్మకడుపు చల్లగుండ మొత్తంమీద అసాధ్యంప్పిండం. ఇప్పటికి సంవత్సరమైనా గుట్టు బయటపడకుండా అన్నిపనులు నెరవేరుస్తున్నాడు. ఎల్లాగో కొంతైనా ఆనందిస్తున్నాను. ఇందుకు నా తప్పేముంది.

గీ॥ వృద్ధజంబుకములు, తమ వేడ్కకొరకు
యౌవనాంగనలను బెండ్లియాడుచుండ:
కులటలను సేయుటే తప్పు ఫలముకాదె?
గడ్డికావలి శునకంబు కాచినట్లు.

(యోచించి) ఇంకెన్నాళ్ళో మాపని సాగేటట్టుగాలేదు. ఈ మధ్యమా అల్లుళ్లేమో. అదోదృష్టితో చూస్తున్నారు. పైగా మా రివొకడు ఇక్కడనే తికానా పెట్టాయించాడు. అయితేం అతనొకపిచ్చివాడు.

స్వా:- (ప్రవేశించి) ఏమ్మ సమాచారం. ప్రణయభాషణాలా ప్రళయ ఘోషణాలా?

కాం:- ఏ వ్రొహృదయతోషణాలు. నేను త్వరగా వెళ్ళాలిరా

స్వా:- అంతమాత్రాని కెందుకొచ్చావు. ఈగోడదాడులో

కాం:- నీ వేడుకూ నీవూ పరాధీనంగాఉండి పరులనోట్లోపడడం దేనికి ఆలోచించి చెప్పు.

స్వా:- అపరాధీనం వదలించుకోడంలో నేవుంది పరమార్థం.

కాం:- ఈ కళేబరం కాట్లోకి వెళ్ళినరోజునగాని లభించదావరమార్థం

స్వా:- పొరపడుతున్నావు. అసాధ్యమనే ముక్కను నాహాయాములో నాల్కమీదకు రానీయకు కబర్దార్.

కాం:- అయితే క్షమించండి అట్టె ఆవేశానికి రాకండి (నవ్వు)

స్వా:- నవ్వులుగాదు... ఇదిగో కాంతం ఇంకెన్నాళ్ళీ మాయవేషాలు.

కాం:- జరిగినన్నాళ్లు జరుగనీయి. మరేం జేస్తాము ఎలా కావల్సిందో

స్వా:- వెర్రిబాగుల వెంకమ్మా ఆ మూలాగ్రంగా ఆనందాన్ని అనుభుక్తం జేసుకునే అవకాశాలుండి కూడ యీ యలగందుల మరజీవనమేమిటి

కాం:- అంత సులభసాధ్యమైన మార్గముండగా ఇన్నాళ్ళనుంచి చెప్పావుకావేం.

స్వా:- ఔ అట్లాఅనుకుంటాని అంతరార్థం చెపుతా. నీకు నిజమైన అనురాగమే వుంటే సంపూర్ణ యావ్వన సౌఖ్యపాత్రమే వుంటే నిమిషాల్లో జేసేవని తెలిసిందా.

కాం:- అదేదో నన్ను చంపక సాయించండిస్వామీ మనస్సులో తళి హత్తమెందుకు.

స్వా:- నారాణిగారిని విసికించినందుకి దేశిక్ష (త్రాగును)

కాం:- నాపాడెశిక్ష. నీవుచెప్పవు నేను వినను. ఇకనేవెళ్తా. ఈ గుసగుడు కుంచాలెందుకు (పోబోవును)

స్వా:- (పట్టుకొని) ఇదిగో చెప్తున్నావిను. ఇక ఒక్కరోజుకూడ నేను ఈనృాల్లో మైరావణ జపాలుచేస్తూ వుండలేను. కాబట్టి నీవు నావెంట రాగలవాలేవా, తేల్చిచెప్పు.

కాం:- అబ్బో, అలాజేస్తే. బ్రతుకుపైఆశలుంటాయా మనకు.

స్వా:- ఏం. ఎంకకి బతుకుల ఆశవదిల్తేనేగాని, నా బ్రతుకు ఆశవదల్దు

కాం:- ఎందుకంటే మావారు అన్నిట ఆచినవారు. మనకు ముప్పు వాటిల్లకుండా యుండదు. అదిగాక ఆర్థికంగా ఇంత సుఖ పడనూ లేము.

స్వా:- ఓహో, యీ చొప్పకట్ట ప్రసంగాలన్నీ బుట్టదాఖలు చెయ్యి సమయం వచ్చినప్పుడు రాజులంతటివారినే రచ్చపెట్టాం.

కాం:- ఎలాగైనా కీడెంచి మేలెంచమన్నారు పెద్దలు

స్వా:- సరి నీకాభయముంటే ఆర్థికంగా, ఆంతరంగికంగా లోకటోకే లేకుండా ప్రణయ డోలికలలో వూగించే ఉత్తమ పథాన్ని ఎందుకు చూచుకోకూడదు.

కాం:- అలాగైతే ఇంక కావల్సిందేమి అదేదో త్వరగా ఊ౯

స్వా:- ఏమంత పెద్ద డొంకతిరుగుడు సమస్యగాదు. మిడతవలె ఎగ రక విను. మీవారి పని కాస్తా పటపటాయిస్వాహా... ...

కాం:- (అదరిపడి) ఆఁ ఆఁ అదామార్గం. ఎంతైనా పాపంగాదు

స్వా:-చ॥ బ్రతికిన నాల్గునాళ్లు భువిఁ బాపము గీవమటంచు దుర్వ్యథా తతిబడి, తాబికారి యువతారముఁదాల్చుచొ, నారకంబు, హృ ద్గత సుమమాభిలాషలఁ యథాయథలై చననీక, నెట్లొ సం గతమొనగూర్చు స్వర్గముగఁ గానరె! నాదు వసందుపోకడల్ (నవ్వి) అవును. సంసారంలో చేతగాని చవటలంతా పాప పుణ్యామంటూ కల్పించుకున్నారు. మనకుకాదు. రెండవది సమయం వచ్చినప్పుడు పురుషునికంటే స్త్రీయే సాహసవంతు రాలంటారు. కాని నీ గౌరవాన్నికూడ గుంటపెట్టి గంట వాయించావు.

కాం:- కాదుగాని, నాకేమో జంకుగావుందే

స్వా:- అబ్బా ఎంతసంగనాడినే. బంగారంలాగ మెరవాలి [illegible] కావాలన్నవాళ్లు అగ్నికి సిద్ధపడాలి. లేకుంటే [illegible] ముత్యాలను పండాలి అంటే జీవబ్రహ్మైక్య సంధానంలో వుందే రహస్యం.

శాం:- (విచారంగా) ఏవిధంగానైనా తెలుస్తే

స్వా:- నీవట్టి అమాయకత్వంతోనిది ఆనాళ్లలో పుట్టవలసినదానివు కావు. నాకన్నా సౌభాగ్యవతి [illegible] నాయనమ్మ మాటలాగానే [illegible]

శాం:- ఎవరూ కథ చేర్చింది [illegible]

స్వా:- వరుసకి నా [illegible] నా పని చెప్పడానికి నాకు [illegible] కార్యం జరుగదు కాబట్టి [illegible] పాపాలకు [illegible] ముక్తులమై [illegible]

శాం:- పాపం అతనేమన్నాడు. దేవుని [illegible]

స్వా:- [illegible] నా [illegible] నాకు స్తున్నావు. చిన్నప్పుడు [illegible] నిశ్చింది ప్రశ్నతో [illegible]. చెప్పు. ఏమంటే పాపం అనేది మన పరిశాస్త్రకు [illegible]. [illegible] మానవజంతువు తన మనస్సులో వున్నదే [illegible] లేక ప్రాయశ్చిత్తం [illegible] పాపం. మనస్సు కోరిన ప్రకృతి సౌభాగ్యాలన్నీ పొంది ఆనందించడమే పుణ్యం. తర్వాత నీకు వచ్చిన సాధువన్నావు. నిజం చెప్పు తప్పి కన్నులొట్టపోయినవాడు అంతా సాధువులే. కానివాడు అనుకూలంగా గాలివీచిరింకా సాధువు [illegible]. [illegible] నైనా శిఖరానికి చేరినవా. నా శ్రీసూక్తులు

శాం:- ఏం చేస్తాడతను, నీ [illegible] మీగాని

స్వా:- హరి హరి, రెడ్డొచ్చి మొదలెట్టమన్నట్టుంది నీ భోగట్టా. [illegible] మీవారు వరమడిగం సేవించుకోగానే నీ పిచ్చిమాటది [illegible] ప్రకారం ఆస్తిపాస్తులన్నిటికి హక్కుదారువౌతాడు. నీ [illegible]

... సహకం సహాకారనాల్నొస్తుంది. అందుకే అతనెక్కువా యీ ధోరణిలో వంటాడనకు

కాం:- (విచారంతో) ఇవ్వన్నీ తలపుకొస్తే తలకాయ తారామండల లాగి కరిగిపోతున్నదే. సంకోచేసేది.

స్వా:- (తలనిమిరి) నీకున్న భయం నాకేమీ లేదు. నీమీద ప్రాచీక ఫుల్లు నా పడకుండా చేసు పని సాగిస్తాను. అంతకు కాదం టావా ఈకోచే ఈ ప్రాణిమంచీ మాజండా పీకు శ్రామ నీయ్యను.

కాం:- సరి. నా పంచ ప్రాణాలు మీ కర్పించాను, పాలనైనా ముం చండి, నీళ్ళనైనా ముంచండి... భారంమీది

స్వా:- (చేయిముద్దాడి) కోటివరహాలమాటన్నావు దజ్జా అంటేనీది

కాం:- (సంభ్రమముతో) ఆకథా క్రమమేంటి త్వరగా చెప్పు ఆలస్య మైంది, అనుమానిస్తారు.

స్వా:- ఆలస్యమెందుకు ఈ రాత్రే శుభస్య శీఘ్రమన్నారు పెద్దలు

కాం:- అబ్బో అంత తొందరెందుకు వీలుజూచి చెప్తాలే

స్వా:- మనకు వీలుగీలే టి అర్థంలేనిమాట. ఎప్పుడు సంకల్పిస్తే అప్పుడు వీలుండితీరుతుంది. మాశంచాంగాల్లో అదిగాక అల స్య కమ్యతం విషం అన్నారు మా సిద్ధాంతి. భయంలేదు. కాబట్టి నీవు మామూలుగా పడుకునేచోటనే పడకో మున లాన్ని నాగబలి పోలుతీసి తర్వాత నిన్ను లేపి కథనడిపిస్తా. జాగత్తగా సంచరించమనుమా.

కాం:- సరి మంచిది; ఇక నే వెళ్తా

స్వా:- ఏది ఒక్కసారి (ముద్దు పెట్టుకొనబోవును, కాంతం చిరు నవ్వుతో వారించి వెళ్ళును)

నా లోకానికి తెల్వి తేటలనేమాట శన్యాయం చేస్తూ చేస్తూ నాగుండె తెగిపోయింది. బ్రహ్మ బేధ్యమైన మన మంత్రా లన్నీ యీ మానవ వ్యాపారాలేమి తెలుసుకోగలవు. మూల మున్న యీ మహాప్రాణిక ముందను, ముకుడాచేసి ముందుడో

పసు లాగేసరికి, నాతాత ముత్తాతలంతా దాసోహమన్నారు ...కాని ఈసంగతి మా ఫకీర్లకు తెలిసిందంటే పడికట్టురాయి పడుతుంది ... అప్పను మా పైల్వానుల సహాయం కూడ అవసరం. కనుక అచ్చమ్మ పెండ్లిలో బుచ్చమ్మ శోభనం అని చెప్పక టూకీగా కథాసంగ్రహం సాయిస్తాను. గడచి గట్టెక్కిన తర్వాత మా బాతా దాదా గాళ్ళను ఉత్తర దక్షిణ ధృవాలకు రవానా జేశానంటే మనకీ బహుళకృత వేషాల్గ్రహం వదలి బృహస్పతి పడకొండింటికి పట్టాయిస్తాడు. ఆపైన కాంతంతో మనకబ్బే బండారంకాస్తా భగ్గుమనిపించి అవిడను అంతగిష్టాని కర్పించి, మళయాళభగవతిని పూజించి మరోమగువ మీద మంత్రాక్షతలు చల్లుదాం. దీనికోజమాఖర్చా. ఇలాటి వాళ్ళంతమందికి చరమగీతాలు చదివాను.

తే॥గీ॥ కల్లులేకున్న గొల్లనిఁ గొత్తికఱచు;
మెత్తగాఁబోవఁజూచిన మొత్తుచుంద్రు;
నేతిబీరల కాణాచి, నేస్తమిచట
ధర్మ పన్నాంకిమ్యది తఱియఁగాదు

(శర్మ, శాస్త్రి, సీసాలతో ప్రవేశం)

స్వా:- Hollow Thanks (సీసాలాక్కొని) అనుపానములేని ఔషధమేమిటోయి అబ్బాయిల్లారా.

శర్మ:- ఏంజేసేదిసాబ్, మటన్ మార్కెట్టులో మందున్నారని మనం వెళ్ళడం బాగుండదని శాస్త్రి మారాంజేసి నన్ను లాక్కొచ్చాడు.

స్వా:- What Sastry అలాగైతే సురా మహాశక్తి సేవకు సుతలాం పనికిరావు. (త్రాగును)

శా:- అలాకాదుసార్ చేతుల్లో బాటిల్సు పట్టుకునిపైగా మార్కెట్టుకు వెళితే మన జంటిల్‌మన్ లక్షణాంకు భంగమనుకున్నాను "ఎక్స్‌క్యూజ్ మి"

శర్మ:- సత్తెకట్ల సర్వన్నా! ఇన్నాళ్ళనుండి మా ఆదర్శంలో ఈ చల్లని తల్లి సేవ జేస్తుకూడ ఆ దేవికుండే విశ్వవ్యాపక నిరతి తెల్సుకో లేకపోయావు. నీ అజ్ఞానానికి బుర్ర కే(క్రే)మొక్కాలి. చెప్తావిను.

సీ॥ బ్రాందీ మహాదేవి నాందియయ్యెను నవ్య
నాగరికుల జగన్నాటకమున
బ్రాంది దేవీకృపన్ బడయుటచే ఘనుల్
నిబ్బరంబుగనుందు రిక్లబ్బులందు
బ్రాందీదయన్ పెద్ద పాటకులేగాక
నటకావతంసులైనారు జగతి
బ్రాందీ ప్రసన్నతన్ బడసిరి ప్లీడర్లు
గొప్పపేరును డబ్బు కోర్టులందు

గీ॥ అన్నిరోగాలకిది పరమౌషధంబు
పిఱికిపందల కియ్యది కలిమి శక్తి
బుద్ధి మాంద్యంబునకు యిది ప్రొద్దుపొడుపు
యీ మహాలోకమునకిదే, ఇంటివేల్పు.

శాస్త్రి:- వహ్వా వహ్వా అందుకే తెల్లవాడు బ్రాందిచుక్క వేయకుండా బయటకాలెట్టడు.

స్వా:- నదేగాని ఇంకెన్నాళ్ళీ పాడుమఠ బ్రతుకీవూళ్ళో

శర్మ:- నాకూ్కడ ఈ వెధవవిలేజిలో వుండటం విసుగ్గానేవుంది

శా:- అందుకనే సంసారులు తిరిగి చెడతారు మనబోటి సన్నాసులు తిరగక చెడతారన్నాడు పూర్వమో పెద్దమనిషి

స్వా:- That is right మనబోటి ఆత్మ సన్యాసులం చాలానాళ్లు ఒక చోటనే టికానా వేశామంటే ఆశాస్త్ర బండారం బయటపడుతుంది.

శర్మ:- అయితే ఎన్నడు గవాళంకడుదాం

స్వా:- ఎప్పుడైనా వెళ్ళచ్చు కాని మన భోగట్టా తెర్చి బేరీజుచేస్తే బేటెప్పు బంకికిగ్రిరంత సున్నయింది.

శా:- అయితే [illegible] ఎలా బయటపడేంటం.

స్వా:- అందుకే మనమొక మహత్తర కార్యం సాధించాల్సివుంది.

శర్మ:- What and how [illegible] స్వామి

స్వా:- మనకార్యం [illegible]

శా:- Yes sir [illegible]

స్వా:- ఈ రాత్రే [illegible] పెద్దలాయకో [illegible] బయట పడ్డామన్న మాటే.

శర్మ:- Very good కాని [illegible]

శా:- ఔను ఈ కొంపల్లో [illegible] శరణంనాస్తి అన్నారు శాస్త్రంలో

స్వా:- అందుకే [illegible] ఇక్కడ నుంచి బిచాణా ఎత్తేద్దాం.

శర్మ:- సంగతి సందర్భాలన్నీ మీరు [illegible]

శా:- వారికి తెలియని ప్రపంచముందా

స్వా:- అదీమాట

శర్మ:- [illegible] గదా?

శా:- (నవ్వుతూ) [illegible]

స్వా:- (మందలిస్తూ) [illegible]

శర్మ:- [illegible]

శా:- అంతే! [illegible]

స్వా:- [illegible]

శర్మ:- [illegible] చేసిన [illegible]

స్వా:- [illegible] ప్రయత్నంలో [illegible]

[illegible]రంగం — సమాప్తి.

చతుర్థాంకం—రెండవరంగం

(శ్రీవల్లభుని పడకగది- మంచంపైకూర్చుండును.)

ఆహా! ఏమిటిది. ఈరోజు నామనస్సేమో డోలాందోళనంగా వుందే. కారణమేముంటుందో ... అన్నను నాబోటి నిర్భాగ్యుని మనస్సెలా ఆనందంగా ఉంటుంది.

సీ॥ బిడ్డలకైనేను బిడ్డనైన వయసునఁ
పెండ్లియాడుటనేమి ప్రియము దక్కె
పసినాడె తలిదండ్రుల బాసినతమ్మునిఁ
పెంచినందులకేమి మంచిదక్కె!
అతుల సంపదలు నా యనుజన్మునకుగాను
కూర్చినందులకేమి కూర్మిదక్కె
పరదేశంబునకు నిల పరయశస్సంపదల్
గడియించినందుకే ఘనతదక్కె

గీ॥ సర్వవిధముల నాశించి సంతరించె
మొండిచెట్టునై నిలచితి పుత్రమిందు
ఏవిధానను సంతోషమెఱుఁగనైతి
బ్రతుకగా నేను! ఇట్టుల ఫలముదక్కె

పైనమా యిప్పుడు నాకేందోళన. దేశదేశములు తిరిగి అనేక ధనవ్యయంతో అసాధారణ కష్ట పరంపరలకులోనై ప్రతిమాలి భంగపడి అతని యిచ్ఛానుసారమైనా ప్రమోదనట్లో గృహోన్ముఖుని జేసుకోగలిగాను. కాని ప్రయోజనం. వాడవివాహితుడై వుండటం నాకెంతో దుర్భరంగా వుంది. వాని మనస్సును సంసారంపై మరలించాలని తత్సంబంధమైన వాతావరణాన్ని కూడ కల్పించిచూచాను కాని కొంచెమైనా చలించినట్లు కనబడదు. ఇకమా వంశవిషయం ఆలోచిస్తే నాకే అధ్వాన్నంగావుంది. నేనాశించిన అభీష్టాలు తీర్చడమే తప్ప నా కార్యాయసంగా తిరిగేదేమీలేదు. పైపెచ్చు నేనంటే

నిర్లక్ష్యభావం. ఇన్ని సహించినా ఇంత పిల్లోపాపోకలిగే ఆశలేదు. (యోజించి) నా ప్రమోద కుమారునకెంతో మంది గొప్పవంశీకులు కన్యాదానం చేస్తామంటున్నారు. నేనేంజేసేది. ఏమైనాగాని. ఇప్పుడు మంచి ప్రశాంతంగావుంది. మళ్లీ నా చేతనైనంతవరకు సంజాయిషీ చేసిచూస్తాను. (ప్రమోదును పిలువ ప్రమోద్ వచ్చును)

ప్ర;- ఏంటన్నయ్యా

శ్రీ:- కూర్చోబాబూ నాకిరోజెంటో దిగులుగావుంది నిద్రరావటం లేదు.

ప్ర:- అంత విభ్రమకారణ మేంటి

శ్రీ:- నాకంతా విభ్రమకారణమే కాందేముంది

ప్ర;- మీ మనశ్శాంతికొరకే సర్వసంగపరిత్యాగంజేసిన నేనుకూడ ఇంట్లోనేవుండిపోతినిగదా.

శ్రీ:- (దుఃఖముతో) నిశ్చయమే కాని నిన్నుచూస్తున్న కొద్దీ దుఃఖ భాజనంగావుంది. చూడకుండావుంటే అంతకన్నా

ప్ర;- అలా దుఃఖపడతారెందుకన్నయ్యా! పెద్దవారు మీరే దుఃఖిస్తే నాబోటివాళ్లగుండె చెదిరిచావాల్సిందే.

శ్రీ;-ఏడ్వక మరేంచేయమంటావు. మనవంశం మనతోనే తుడ ముట్టాల్సిందేగా..

ప్ర:- అలా అనకండి నాసంగతి వేరు మీసంగతి వేరు

శ్రీ;- మన ఇద్దరిసంగతి వకటే యీ జన్మలో నాకు సంతానప్రాప్తి వుంటేగా

ప్ర;- నిరాశపడతారెందుకు

శ్రీ;- నావిషయంలో నాకు చాలా దినముల్కితమే నిరాశకల్గింది కాని నీపైన్నే ఆశలన్నీ నిల్పాను.

ప్ర:- నాపైనే నాకాశ లేనప్పుడు మీ ఆశకూడ నాపైనే నిల్పకండి.

శ్రీ;- సరి నేనేంజేయగలను. నీవు నాకంతవాడవైనావు నీకు తెలి యనిదేముంది పైగా నీకుచెప్పే సమర్థతా నాకులేదు.

ప్ర;- అలాఅనకండి నేనెంత పెద్దవాణ్ణయినా మీకంటే చిన్నవాణ్ణే నాకు మీరెప్పుడైనా చెప్పగలుగుతారు.

శ్రీ;- చెప్పగలిగితేమాత్రం వినేవాళ్ళున్నప్పుడుగదా ప్రయోజనం.

ప్ర;- ప్రయోజనం లేకేం చెప్పండి.

శ్రీ;- నీకు తెలియం దేముంన్నది. యావ్వనుడవు. చాలినంత ఆస్తి.........

ప్ర;- మీ భావం నాకు గ్రాహ్యంఅయింది. ఆ విషయాలన్నీ నిజమే కాని యీ నిర్భాగ్యునికి ప్రాప్తి లేనప్పుడు మీ రేం చేస్తారు.

శ్రీ;- అవకాశా లున్నప్పుడు ప్రాప్తి అనడంలో అర్థం లేదు.

ప్ర;- నా అంతరాత్మ అంగీకరించనప్పుడు నే నేం జేసేది.

శ్రీ;- నీవు పరమార్థి వని నాకు తెలియందికాదు. కనుక నీకు కావల్సిందల్లా ముక్తిపథమే అనుకుంటాను.

ప్ర;- అవును. అంతే.

శ్రీ;- అయితే వేద వేదాంగ పారంగతులైన ముముక్షువు లేమన్నారో విన్నావా.

గీ. శక్తియుక్తుఁడు పరమార్థిముక్తికొఱకు
వనముఁజర ముక్కుమూయఁగ జనఁ డెవండు,
ఆఁలుబిడ్డలసంసరణాంబురాశి,
నీటఁ గల తామరాకుఁగా నెగడవలయు.

కాబట్టి రాజయోగమే మోక్షకామికి పుత్తమపథం.

శ్రీ;- ఇవన్నీ నేను కాదనను. కాని హృదయం లేని జీవచ్ఛవాన్ని. నే నంత సమర్థుడను కా ననుకుంటా. క్షమించండి...... అన్నయ్యా, మీ మాటల కెదురాడటం వుభయత్రా దుఃఖ కారణ మౌతుంది. కాబట్టి నేను వెళుతా. చాలా రాత్ర యింది. మనస్సు కుదటబరచుకొని పడుకోండి. (వెళ్ళుతూ)

గీ. నశ్వరం బగు సంసారనాటకమున
క్లేశ లేశంబు లేకయే కేలఁబడిన

పెన్నిధిఁ బీడునే? ఎట్టి జేల యైన;
యోగి భోగి కాఁగోరిన యోగ్య మగునె?

(వెళ్లును)

శ్రీ:- (నిట్టూర్పువిడచి) వీనితో కాష్టవాదం జేయటం నిష్ప్రయో జనం......బహుశః తాను వలచిన పిల్లను పోగొట్టుకొన్నం దుకు వీడికి సంసారంపై మమత పోయుండొచ్చు. సరి. అన్ని అఘాయిత్యాలకు వప్పుకొని కాపురం పెట్టిద్దామన్నా ఆ పిల్ల ఆచూకీ ఏమీ తెలిసిందిగాదు. వీడి మనోవైకల్యం చూస్తే ఆవిడ దొరికి నాచేపట్టని నా కనుమానమే. హా దైవమా! ఇందరిమధ్య నన్నొక పిచ్చివాణ్ణి చేశావు. ఇక నీ యిష్టం, నా ప్రాప్తం.

ఉ. ఒక్కఁడు సంతు గోరి మరియొక్కఁడు బిడ్డలు యెక్కఁగాఁ, బలుఁ
డొక్కఁడు నాతికై ముసలి యొక్కఁడు భార్యలపోరుచేత; నిం
కొక్కఁడు తిండికై పిసినియొక్కఁ డమేయ ధనంబు గావఁగాఁ
నిక్కరణిన్ జగంబు మది నేడ్చుట నీకు ముదంబె? ఈశ్వరా.

(మేను వాల్చును)

(ముగ్గురు చోరులు ముసుగులతో ప్రవేశం)

1వ - (రెండవవానితో) ఇదిగో నీ వా చాయన వెళ్ళి ఏమైనా విలువైన వస్తువులు లభిస్తవేమో వెదకు. (సైగచేయును) మూడవవానితో) నీవు నలువైపుల కావలా కాస్తూవుండు. నేను అతని మొలలో వున్న ఇనప్పెట్టె తాళపుచెవులు తిన్నగా లాగేస్తాను. (అని శ్రీవల్లభుని సమీపించి బాకుతో పొడవగా అతను ప్రమోద్ అని కేక వేసి స్మృతి తప్పును.)

శర్మ:- బాబో ఎంత పని జేశావే, నాకు కంపమెత్తుతుంది.

శా:- నా కాళ్ళు వణకుతున్నవి. ఏం జేసేది?

స్వా:- వైరినాగన్నలు నే నేం జేసేది? కీస్ తీసేవరకు మేల్కొని నా చేతిని గట్టిగా పట్టుకున్నాడు. గత్యంతరం లేక యీ పని జేయాల్సొచ్చింది, భయ మెందుకు?

శర్మ:- సరి జరిగిందేదో జరిగింది. ఇప్పటికైనా పలాయనం సాగిస్తే కీడులో మేలౌతుంది, జల్దీ,

స్వా:- నో, నో. అదెప్పటికైనా మోసం. మీా కర్జంటుగా పోలీసులను పిల్చుకురండి, నే నంతా చక్రం తిప్పేస్తా.

(ముగ్గురు వెళ్ళుదురు)

(ప్రమోద్ ప్రవేశము)

హా, అయ్యో, అయ్యో, యిదేమిటి కలగంటున్నానా! అన్నయ్యా, అన్నయ్యా (పైనబడబోయి బాకును జూచి నిర్విణ్ణుడై మెల్లగా బాకును లాగి ప్రక్కన కూర్చుని) (ఏడుస్తూ)

అన్నా, నీ విచారములన్నీ వదలించుకొంటివా. నీవు పెట్టిన గిర దాటను. నన్ను నమ్మి ఒకసారి నావైపు చూడవా. నీ తమ్ముని వదలి వెళ్ళుదువా? ఈ మాటాడవా? నాపై కోపం వచ్చిందా? క్షమించవా?

ఉ. అన్నా నన్విడిపోయితే! సకలము నా కానందమున్ గూర్పఁగాఁ
జెన్నొందె యిక్కటులన్ సహించినను ని న్నేమారితిఁ గాన, నీ
విన్నాణంపుదయార్ద్రదృక్కులను న న్వీక్షించి మన్నింపుమా!
నన్నున్ బోలిన సర్వశూన్యహృదయుల్ నాశంబుగా రేలకో.

(కోపంతో) ఎవడురా నా అన్నను పొడిచింది నిలు, నీ డొక్కలో నిద్రపోతాను. నివ్విదే బాకుకు చవిజూపి నా అన్నగారిపాదాల కర్పిస్తాను. మొగవాడవైతే నిలు. ఛీ దొంగ. (పరుగెత్తబోగా కాంత ఎదురై)

కాం:- ఏం ప్రమోద్, ఇంత ఆర్భాటంచేస్తూ పరుగెత్తుతున్నావు? ఈ అర్థరాత్రివేళ. (ప్రమోద్ మాట్లాడక శ్రీవల్లభునివద్దకు వెళ్ళి చతికిలబడును.)

కాం:- (దృశ్యం చూచి) అయ్యో, బాబో, హత్యా, హత్యా. (తల కొట్టుకుంటూ) నా దీపా న్నార్పేశారో బాబూ, నా కెవరు దిక్కు దేవుడా. నా దేవు న్నెత్తుకుపోయారు.

స్వా:- (ప్రవేశించి, ఆదుర్దాతో) ఏం జరిగిం దేం జరిగిం దమ్మాయి.

కాం:- ఇంకేముంది స్వామీ, నా ఆశలన్నీ ఆరిపోయినవి. (శ్రీవల్లభుని జూపును.)

స్వా:- ఆహా, ఎంత మోసం లేక ద్రోహమనికూడ చెప్పవచ్చును. ఎంత ధర్మవిరుద్ధమైన కార్యం జరిగింది. పావం ధర్మప్రభువు. (శాంతంతో) అమ్మాయీ, చచ్చినవారిని శోకించి సాధించ గలరా. కర్మానుభవం అనుభవింపక ఎంతటివారికిని తప్పదు. భగవత్సంకల్పమునకు మన మెన్నటికిని బాధ్యులము కాము. ఊరడిల్లుము. మానవదేహములు బుద్బుదప్రాయములు.

(పోలీసులు ప్రవేశింతురు)

పో:- మర్డర్, మర్డర్ ... ...(పరిశీలించును)

స్వా:- ముర్దార్ గాదండీ మహానుభావా. హలాల్ చేసినారు. పరిభాషలో దీన్ని హత్యనికూడ అనెదరు.

పో:- (తీక్ష్ణంగా) ముర్దార్ అనలేదయ్యా మర్డర్ అన్నాను. నీకు చెవులు లేవు.

శర్మ:- ఏకవచన ప్రయోగం చేస్తున్నారే. మా గురువుగారిని. మరియాద కాదనుకుంటాను మీబోటివారికి.... ...

పో:- కామూష్. వైధవవాగుడు నీరూలూ.

స్వా:- వారి కంఠమాత్రం తెలియదా? మంచి ధర్మశీలు రని విన్నాను.

పో:- ఆగండి. పొడిచేటప్పుడు ఎవరైన చూచారా?

స్వా:- మేము చూడలేకపోయితిమి. కాని యీ యమ చూచెనట.

పో:- ఏమమ్మా నీవు చూచావా? ఎవరు పొడిచారు?

కాం:- చూచాను బాబుగారు. (ప్రమోద్‌ను చూపి) ఇయనే.

పో:- ఇతనే యని ఎలా రుజువుచేయగలవు?

స్వా:- ఇంకెవరు బరిమార్చెదరు. శ్రీవల్లభుడు ధర్మమూర్తి.

పో:- షటప్. ని న్నడుగలేదు.

స్వా:- చిత్తం.

కాం:- మావారు కాంతం అని కేక వేసేసరికి నే పరుగెత్తుకొచ్చా. చూద్దునుకదా, ఇంకేముంది; యీ మహానుభావుడు వంగి తన బాకును లాగుతున్నాడు.

పో:- పొడిచినవాడు మిమ్మ చూడటంతోనే పరారీకాలేదే ?

కాం:- పారిపోకముందే నేను వచ్చాను.

పో:- అయితే?

స్వా:- పారిపోయినచో హంతకు డని నెద రని ఆతని భయము,

పో:- సైలెన్సు. నిన్నడుగలేదు. [కాంతంతో] చెప్పవమ్మా.

కాం:- అంతే బాబూ, బ్రహ్మచార్లుగారు చెప్పిందే నిజం.

పో:- సరికాని యీ గడ్డంసాయి బెలా వచ్చాడు ?

కాం:- నాకు భయంకలిగి గొల్లుమనేసరికి వచ్చాడు.

పో:- నాకొరకు మనుషుల నెవరు పంపించారు ?

స్వా:- మేము పంపియుంటిమి.

పో:- అమ్మగారు అరచేవరకు నీవు ఎక్కడ ఉన్నావయ్యా ?

స్వా:- మేము పూజామందిరములో నుంటిమి.

పో:- నాకై వచ్చినవా రెవరు ?

స్వా:- మా ప్రియశిష్యులు.

పో:- అప్పుడు వా రెక్కడ వున్నారు ?

స్వా:- మాయొద్దనే యుండిరి.

పో:- అంతా వకసారే వచ్చారా ?

స్వా:- మేము పరుగెత్తి వచ్చుచుండగా వారు నన్ననుసరించిరి.

పో:- మీ మంబా రెంతమందయ్యా ?

శర్మ:- వారు సూరాఘవతులు. సిద్ధులు, సాధ్యులు, గంధర్వులు.

పో:- అయితే.

స్వా:- "నా" అను మాట మా శీలమునకు లాఘవము.

పో;- (నవ్వి) నీవు వచ్చేవరకేం జేస్తున్నావు ప్రమోద్ ?

స్వా;- ఇంకనూ పలాయనమయ్యే యత్నంలో వుండెను.

పో:- నీవేమైనా అడ్డగించావా ?

స్వా;- మమ్ము చూడగానే కాలు కదల్చలేక వణకుచుండెను. మే మెంతైనా యోగబలము కలవారము.

పో:- [ప్రమోద్‌తో] నీ పేరు ?

ప్ర:- ప్రమోదకుమారు డంటారు.

పో:- నీవే హత్యచేశావా ?

ప్ర:- నాకేమీ తెలియదు.

కాం:- అబ్బా, ఎంత నాలిముచ్చు.

స్వా:- మరి ఏమనును. కలిమాయ, ధర్మదేవత దారి తప్పినది

పో;- నీ వలా అనడం అనవసరమమ్మా.

కాం;- (ఏడుస్తూ) అయ్యో దేవుడా, నాకే అనవసరమట. నా దేవుణ్ణి ఎత్తుకుపోతూవుంటె.

స్వా;- అమ్మాయీ! గతజలసేతుబంధనమేల. మనస్సు కుదుటబరచుకొనుము. భయపడకుము.

శర్మ;- ఔను తల్లీ. కావల్సిందేమో ఐంది. ధైర్యం తెచ్చుకోండి.

శా;- విధివ్రాత నెవరు తప్పించుకొనగలరు ?

పో;- ఉస్. చాదస్తపుబావనాళ్ళంతా జమయినారు. అలికిడిచేశారంటే అవతలికి గెంటివేస్తా. కబడ్దార్. (ప్రమోద్‌తో) నీ విక్కడి కెలా రాగలిగావు ?

ప్ర;- నేను ప్రక్కగదిలోనే పడుకున్నాను. ఏదో బుక్కు చదువుకుంటూ. ప్రమోద్ అనే కేక వినబడగానే వచ్చేశాను.

పో;- వచ్చేవరకు ఏం జరిగింది ?

ప్ర;- నా బ్రదర్ మూల్గుతున్నాడు. ఎవరో పరుగెత్తినచప్పుడు మాత్రం వినవడ్డది.

పో;- నీవు వెంబడించకుండా ఎలా పూరుకోగలిగావు ?

ప్ర;- బాకు నా అన్నగారి ప్రక్కలో గ్రుచ్చుకొనివుండడంవల్ల అది లాగివేయకుండా వుండలేకపోయాను. అదిగాక ఆ దృశ్యం చూచేటరకు కలిగిన భయసంక్షోభాలవల్ల అక్కడే కూలబడ్డాను.

కాం;- అయ్యో, పిల్లాజెల్లా లేనివాళ్ళం ఏం కట్టుకుపోతామని చంపాల్సొచ్చింది నా దేవుణ్ణి.

పో:- నీ పేరేమమ్మా ?

కాం:- నా పేరు కాంతమండీ బాబూ.

పో:- నీ భర్తతో ప్రమోదు కేమైన తగాదావుందా ?

కాం:- ఉన్నది బాబూ లేకేం. ఇతనొక మాలపిల్లను యెత్తుకొచ్చి యింట్లో వుంచబోనంటే దానికి మావా రొప్పుకోనలేదు. దానిపై మద్రాసులో కాపురంపెట్టాడు. ఆవిడకాస్తా లేచిపోయిందట. అంతటితో యింటి కొచ్చాడు. కులభ్రష్టుడైనాడని అన్నగారు కోప్పడి యితన్ని ప్రత్యేకగదిలో వుంచారు. రోజూ తగాదా పెట్టుకొనేవాడితను. నా భర్తకీ లోకంలో ఎవరితోనూ విరోధం లేదు. ధర్మదేవునిలాంటివాడు. ఈ స్వామివారికన్నీ తెలుసు.

పో:- నీ కన్నీ ఎలా తెలుసునయ్యా స్వామీ.

స్వా;- మాకన్నీ అవగాహనమే. ఏలననగా మేము మఠాధిపతులము. ధర్మవేత్తలము. కాబట్టి సాంఘికసమస్యలన్నియు మావద్దనే పరిష్కరింపబడుచుండును.

పో:- ప్రమోద్‌కుమార్! నీవే మర్డర్ చేసినట్లుగా రుజువైంది. దీనికి నీ సమాధాన మేమి ?

ప్ర;- (వెర్రిగా) నా కెట్లయినా సమాధానమే. నా కావంతకూడ విచారం లేదు. అన్నగారి హత్యావిచారంతప్ప.

పో;- (కానిస్టేబిల్ తో ప్రమోద్‌ను చూపుతూ) యీతన్ని అరెస్టు చేయుము.

(జవాన్ ప్రమోద్‌ను బంధించి తీసుకొనిపోవుచుండ)

ప్ర:-

ఉ. ఓ సకలాంతరంగ ! మదినూఁహ్యపుట నా కెఱింగించితే! న
న్నే సకలం బటంచుఁ గొడ నెంచిన యట్టి మదగ్రజాంతమున్
గాసిల నాదు కన్నులకుఁ గానఁగ జేసితి వంతె కాదు, నట్
దోసిగ జేసితే, జనుము దొంగలబోనుకు వీతరాగ్రై.

(వెళ్లును)

పో;- ఏమమ్మా మీకు కారుందా ?

కాం;- ఎందుకు బాబూ

పో;- మీవారిని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళడానికి.

స్వా:- శవం అపవిత్ర మగునుకదా !

పో;- చచ్చాడని ఎలా తెలుసు నీకు. స్పృహతప్పకూడదా ?

కాం;- (ఏడుస్తూ) ఇం కెక్కడి బ్రతకడం బాబూ.

స్వా:- అవును, వారు గొప్ప వంశీకులు. చక్కగా శాస్త్రోక్తంగా దహనక్రియలు... ...

పో;- నోరుమూయి. చచ్చినా పోస్టుమార్టం తప్పదు. (శర్మతో) కారుడ్రైవరును పిలవ్వయ్యా అర్జంటుగా.

(తెరవ్రాలును.)

చతుర్థాంకము సమాప్తి.

కళ్యాణి



పంచమాంకము

మొదటి రంగము

(భిక్షుకుడు, మానవుడు - వీధిలోన)

పాట ("లోకమంతా లోభులు" మాదిరి)

లోభులన్న యీ లోకమా - అధికారుల దుర్యోగా
దేశాభిమానుల ఘోషణం - బాకాశరోదన మయ్యోగా.
ధర్మదేవత దారితప్పెను - దుర్మదాంధుల ధాటికి
మర్మమెఱుగర సోదరా - స్వార్థమియ్యది కాటికి (దే)
అంటరానితనమనీ - యాత్మయందే కానరా
అన్యులాశ్రయమందగానే - అంటుమాయ మదేలరా. (దే)

భిక్షు - అమ్మో! ఒక్కరైనా బిచ్చమేసేవారు లేరే. హా దైవమా మాకేం దిక్కు? మా మొర వినేవారీ లోకములో లేరా? కల్పించి లేనివాళ్ళకు, అంటరానివాళ్ళకీ ప్రపంచంలో తావే లేదా? ఎంత నీచము! మానవశరీరానికే అంటున్నప్పుడు ఇక అంటు లేని వస్తువేది? ఇలాంటి అత్యాచారాలను సృష్టించిన పెద్దలుమాత్రం మనుష్యులు కారా? పెద్దల కత్తులకు రెండువేపులా పదును. ద్రోహాలు.

సీ. పెద్దల మహవారు పేరాశతనమున
అన్నదమ్ముల మాస్తి నపహరింత్రు
పెద్దలు సేవింత్రు పెక్కు హరాములు
గొద్దివారికి నదిరద్ది యంత్రు
పెద్దల కామంబు బెదరను వరుసను
మానభంగమును జూచి కోరుచుంద్రు

పెద్దలు భుజియింతు పెరవారలను గూడి
తోడివారిని ముట్టఁ దోస మంద్రు

గీ॥ పెద్ద లనువారి చరితలు పేరుకొనఁగ
నాది శేషునికైనను యలవి కాదు
పిఱికులను జూచి వేతురు పీలలకట!
యిట్టి లోకాన మముబోంట్ల కెవరు దిక్కు?

అయ్యో మూడు రోజులు అన్నం లేక తెలివితప్పి పడిపోయిన యీ పిల్లవాణ్ణి ఎట్లో పోషించుకుందాం అనుకున్నాను కాని అబ్బా! యింత గంజైనా పోయు లేకపోతివా దైవమా.

మాధ:- (ఏడుస్తూ) అబ్బా ఆకలేస్తూవుంది. నడవలేను. నా అక్కను ఎప్పుడు చూపిస్తాక.

బి:- ఏడ్వకు తండ్రీ. ఇప్పుడే అన్నం పెట్టిస్తా. మీ అక్కకొరకే వెళ్తున్నాంకదా......కలిమిలేములు కావడికుండలు. ఏనాటికైనా శుభదినాలు రాకపోవు. నడ్వబాం రా.

—: పాట :—

ఎవరి కెవరు లేరో మాధా స్వార్థమయ మీ జగము
తోడిమానవులనోస మెంతురు తుచ్ఛపురుషులను జేయుచుందురు
అన్నిట తామే యధికుల మందురు కన్ను కైరనా యిది తగదన్నా ॥స్వార్థ॥

రెండవ రంగం

(హాస్పిటల్‌లో మంచంపై శ్రీవల్లభుడు, కల్యాణి నర్సు వేషములో)

నర్సు:-

ఉ. నాదు మనోవిభుండు బహునర్మిలి పత్నిగ నన్ గ్రహించి దా
యాదుల శ్రీలనోడెను మదర్పితరాగసుధానురక్తిమై,
నా దురదృష్టమే మనుదు నట్టి విడె, నా ప్రభుఁ గాంచు భాగ్యమే
లే దవ గుండె నీరగు, కులీ నని యెంచడో; కావఁగల్గునో.

హా ప్రభూ! నా మొరాలకించేవా రెవరు? తండ్రిసమానులైన డాక్టర్‌గారు నా భర్తకై దేశమంతా వెదకించారు. కాని లాభం లేకపోయింది. ఇంకా ప్రయత్నం సాగిస్తానని గడువు పెట్టారు. నాలో ఉన్న ఆసే నన్ను లాక్కొస్తూవుంది...... నా ముద్దుల తమ్ముడు అన్నాహారా లేక (ఏడుస్తూ) ఎక్కడ ప్రకృతిలో లీనమైపోయాడో. జాడ యేమీ లేదు. అయ్యో దేవుడా! లోకంతో పాటు నీకుకూడ పక్షపాతబుద్ధి కల్గిందా. (కండ్లు మూయును)

(తెరలో మాధవుడు "లోభులకు" అను పాట పాడును.)

నర్సు:- (విభ్రాంతితో) ఆఁ అదేమి, నా తమ్ముని కంఠధ్వని వినబడుతుందే. (వినుట నభినయించి) తప్పక నా తమ్ముడే. (మాధవుడు ముందుసైడులో మళ్ళీ పాటపాడును. కల్యాణి ముందుకు నడచి మాధవుని చూచి) మాధవా (అనగానే మాధవుడు అక్కా అనును. ఇద్దరు కౌగలించుకొందురు.)

నర్సు:- మాధవా, ఇదేమి ఆకారము! (ఏడుస్తూ) నావల్ల నీ కెన్ని కష్టాలు వచ్చాయిరా బాబూ. అలసినట్టుగా వున్నావు. కూర్చుండువుగాని రా. (కుర్చీలో కూర్చో బెట్టును)

మాధ:- (ఏడుస్తూ) ఇన్నాళ్ళదాకా ఎక్కడున్నావక్కా?

నర్సు:- ఏడ్వకు నాయనా, ఇదంతా మన ప్రారబ్ధం. తర్వాత నింపాదిగా మాట్లాడుకుందాం. ముందీ పండ్లు తిను. (పండ్లు యిచ్చును)

రోగి:- (పొర్లుచూ కలవరించును) ప్రమోద... ...

నర్సు:- (ఆశ్చర్యంతో) ఆఁ యిదేమి? ఈ వ్యక్తి ఎవరు? నా భర్తపే రుచ్చరించుచున్నాడే! ఈయనకు వారితో ఏమైన సంబంధముండవచ్చునా, లేక కలగంటున్నానా! (యోచించి) కాదు నిజమే.

గీ॥ అమృతపు పలుకు నా నాథునామాక్షరములు
కౌగలించెను నేడు నా కర్ణయుగము

[illegible]

మాధ:- అక్కా [illegible] మందిరంలో పడుకున్న దెవరే ?

నర్సు:- నాకు తెలియదు. ఇదివరకు [illegible] మన [illegible]

మాధ:- మన [illegible] ఉన్నాడే ?

నర్సు:- [illegible] తెలియలేదు.

రోగి:- (పార్వతీ [illegible] అని కలవరించును)

మాధ:- [illegible] బావను [illegible] ఆయన నడిగితే బావ జాడ తెలుస్తుందేమో అక్కా.

నర్సు:- రోగి అపస్మారకంలో ఉన్నాడు. [illegible] మరీ [illegible] తుంది జబ్బు. అయినా ప్రపంచంలో ఎంతమంది [illegible] ఓ కేతీర్థుగా! (ఆలోచించి) అంత అదృష్టమా! [illegible] నా హృదయాని కేదో [illegible] ఆందోళన కలుగుతుందే (రోగి) మా వారికో అన్నగారున్నారని చెప్పేవారు. ఈయనన్ని [illegible] సరి, ఏమైనగాని డాక్టర్ బాబు వచ్చేస్తున్నారు. [illegible] సేవ చేస్తూంటా [illegible] (సద్దుచేయుదును)

డాక్టరు:- (ప్రవేశించి) (మాధవుని జూచి) [illegible] కల్యాణి?

కల్యా:- (సంతోషంతో) పెద్ద నాన్నగారు. మీ దయవల్ల [illegible] దొరికాడు.

డా:- ఎలా దొరికాడు? (మాధవుని తల నిమురును)

కల్యా:- కొంతకాలం పాటపాడుతూ, బిచ్చమెత్తుతూ [illegible] ముందుగా వెళ్ళుతుంటే, వాని గుర్తించి తీసికొచ్చాను.

డా:- అయ్యో పాపం. త్వరగా [illegible] ఇంటికి పంపించు. బట్టలు మార్చుకొని భోంచేస్తాడు.

కల్యా;-అలాగే. (లోపలికి పంపి మరల వచ్చును)

డా;- అమ్మా! యీ పేషంటు టెంపరేచ రెలా వుంది?

కల్యా;-నార్మల్ గానే వుంది సార్.

డా;- బాగా నిద్రపట్టిందా?

కల్యా:-పట్టింది సార్.

డా;- లేవగానే మెడిసన్ నివ్వు.

కల్యా;-మంచిది. (డాక్టర్ పోబోవ) యీనకీ దెబ్బ ఎలా తగిలింది సార్?

డా;- బాకుతో పొడిచారట.

కల్యా:-ఏ వూరండీ వీరిది?

డా;- ఏదో వూరట. మన కెందు కొచ్చింది? (పోబోవ)

కల్యా:-రెండుమూడుసార్లు కలవరించాడు సార్.

డా;- ఏమని?

కల్యా:-(తల వంచికొని) మావారి పేరు?

రోగి;- ఆ. నా తమ్ముడేడీ? నా ప్ర... మో...ద్.

డా;- మీరు మాట్లాడవద్దు, ఆయాసం కల్గుతుంది. (రోగివద్దకు వెళ్ళి అనును)

కల్యా:-పావం. తమ్ముని చూడవలె నని కలవరపడుతున్నాడు. పిలిపించరాదండి.

రోగి:- నా ప్రమోద్‌ను చూడకుండానుండ లేను. నన్ను వెళ్ళనివ్వండి (లేవబోవును)

డా;- (పడుకోబెట్టి) తొందరపడకండి. మీ తమ్ముడిప్పుడే వస్తాడు. పడుకోండి.

(కోర్టు ప్యూన్ చీటీ తెచ్చియిచ్చును)

కల్యా:-బాబూ! మీ రేదో నాకు తెల్పకుండ కప్పిపుస్తున్నారు. మావారే అయివుంటారు.

డా;- తొందరపడకమ్మాయీ. (రోగితో) మిమ్మ పొడిచిం దెవరో చెప్పగలరా?

రోగి:-మనిషిని చూచానుకాని పరిచయంలేని ముఖం.

డా;- మీ తమ్ముడైతే కాదుగదా.

రోగి;- ఆఁ నా తమ్ముడా... నా ప్రమోదుడా ...ఎన్నటికీ కాదు.

కల్యా:-వారితమ్ము డని ఎవ రన్నారు సార్ ?

డా:- కల్యాణీ, యీ ప్రమోదుడే నీ భర్త. ఇన్నాళ్ళనుండీ ప్రమోదుడే నేరస్తు డనే వుద్దేశ్యంతో, నీకు చెపితే బెంగపడతావని నిజం దాచాను. ఇక విచారం లేదు. నీ కష్టాలు కడతేరినట్టే.

కల్యా;-అయితే వా రెక్కడ వున్నారో చెప్తె నే వెళ్తా.

రోగి:-డాక్టరుగారూ యీమె ఎవరు?

డా:- ఈమె నీ తమ్ముని భార్య, కల్యాణి.

రోగి:-అయ్యో, యీ దంపతులకు నామూలంగా, వియోగదుఃఖం కలిగింది. నే జేసిన పాపమంతా అనుభవిస్తున్నాను.

డా:- రేపు కోర్టులో మీ కేసు వాయిదా వుంది. మిమ్ము తీసుకు వస్తా నని జడ్జిగారికి కబురంపుతాను, అక్కడ మీ స్టేటుమెంటు యివ్వాల్సొస్తుంది.

రోగి:-మరి నా తమ్ము డేడీ? త్వరగా పిలిపించండి.

డా;- అలాగే. మీ తమ్ముడు మీ వూ రెళ్లాడు. రేపు వాయిదాకు గాని రాడు. ఓపికపట్టండి.

[తెర పడును)

నాల్గవరంగం
— జడ్జికోర్టు —

(జడ్జి, ప్రాసిక్యూటర్, స్వామి, శర్మ, శాస్త్రి, కాంతం, జవాన్)

[ప్రమోద్ బోనులో నిల్చును]

ప్రాసి:-(లేచి) యువర్ ఆనర్, 25 వ జూలైమధ్య రాత్రి 2 గంటలకు శర్మ, శాస్త్రి అను యిద్దరు నా స్టేషన్‌కు వచ్చి శ్రీవల్లభ జమీందార్ మర్డర్ జరిగిందని ఇన్‌ఫాం చేసినందున వీరమల్లు అనే 245 కాన్‌స్టేబిల్‌ను వెంట నిడుకొని స్పాటుపైకి వెళ్ళితిని. వెళ్ళేసరికి కాంతంగారు, స్వామీజీ, జమీందారు మంచంకు చెరొకప్రక్క నిలబడియున్నారు. ప్రమోద్‌కుమారుడు రక్తపుచేతులతో చాకును తనవద్ద పెట్టుకుని, జమీందార్‌ప్రక్క లో కూర్చునివున్నాడు. నేను విషయమంతా డిటేల్స్ విచారించి ప్రమోద్‌కుమారుడే నేరస్తుడని గ్రహించి, అతనిని అరెస్టుచేశాను. సో యువర్ ఆనర్. దోషికి కఠినశిక్ష విధించి యికముందు యిలాంటిదురంతములు జరుగ్గకుండా చేయగలరని ప్రార్థిస్తున్నాను.

(మరా)-హాత్యాస్థలములో నేను చేసిన ఎంక్వైరీ ఫయిల్ యువర్ ఆనర్ యిదివరకే చిత్తగించారు. తిరిగి మనవిచేసుకొనుట అనుచిత మనుకుంటాను.

జడ్జి:- ప్రమోద్, నీవు నిర్దోషి వని రుజువుచేయు సాక్ష్యమేమైన వున్నదా ?

ప్ర:- ఏమీ లేదు. నాకు ఆ దేవుడే సాక్ష్యం.

జడ్జి:- నీవు ప్లీడర్‌ను పెట్టుకోలేదా ?

ప్ర:- నా కెవ్వరు అవుసరం లేదు.

జడ్జి:- మంచిది. కాని యీ దోషారోపణవిషయంలో నీవు స్వయముగా మాటాడదలచావా ?

ప్ర:- నే నేమీ మాట్లాడదలుచుకోలేదు.

జడ్జి:- అయితే ప్రాసిక్యూటర్ చెప్పినదంతా ఒప్పుకున్నావన్నమాట.

ప్ర:- అయ్యా అంతా ఒప్పుకుంటాను. కాని హత్య చేసింది మాత్రం నేను కానని దృఢంగా చెప్పగలను.

ప్రాసి:-యువర్ ఆనర్ దోషిత్వమంతా అతని ముఖంలోనే కన్పడుతున్నది

స్వామి:-నిజం ప్రభూ. ఇక అతనినివిచారించుటకూడ అనుచితమనియే నా తలంపు.

జడ్జి:- సైలెన్సు. కాంతంగారు! ప్రాసిక్యూటర్ చెప్పిందంతా నిజమని ఒప్పుకుంటారా ?

కాం:- (ఏడుస్తూ) అయ్యో దేవుడా, ఒప్పుకోక యింకేముంది ప్రభూ, అంతా కండ్లారా చూచిన సంగతే.

జడ్జి:- అయితే నీ మరదిని శిక్షించవలసినదేనా ?

కాం:- ఎక్కడి మరది. నా దేవుని మింగి కూర్చున్నాడు. అతన్ని తగలేసినా పాపహరంకాదు ప్రభూ.

జడ్జి:- [నవ్వుతూ] స్వామీజీ! ప్రమోద్ హంతకుడని నీవు గట్టిగా చెప్పగలవా?

స్వా:- ఆఁ. దోషియే స్వయముగా తన దోషిత్వము నొప్పుకొనుచున్నప్పుడు నే జెప్పుటకు సందియ మేల ?

జడ్జి:- అట్లయిన ప్రమోదకుమారునకు శిక్ష తప్పదు.

స్వా:- దేవర చిత్తము. న్యాయమూర్తులకు తెలియని దేమున్నది. శిష్టాస్మృతి ననుసరించుటయే ప్రభువులకు సర్వదా శ్రేయము. (ఆగి) అయ్యా, నా దొక విన్నపము.

జడ్జి:- ఏమది చెప్పుము.

స్వా:- తన భర్తశవమును తన కప్పగించ లేదని కాంతంగారు మిక్కిలిగా దుఃఖించుచున్నారు.

జడ్జి:- శవా న్నేమి చేసుకుంటుందయ్యాస్వామీ.

స్వా:- అయ్యా, శ్రీవల్లభుడు గొప్ప పురుషార్థి. అతని శవమునకు శాస్త్రరీత్యా కర్మకాండ జరుపకుండినచో పరలోకగతు లుం

డవు. పాప మీ సాధ్వి భర్తవియోగదుఃఖమున ఎక్కువ కాలము జీవించు నని తోచదు.

(జడ్జి నవ్వును. అందరు ఖిన్నులయ్యేదరు. ఇంతలో డాక్టర్, శ్రీవల్లభుడు ప్రవేశం)

శ్రీవ:-[ప్రమోద్‌ను చూచి] నా ప్రమోద్ [ప్రమోద్ చెంతకు పోబోవ, డాక్ట రాపును.]

ప్ర;- అన్నయ్యా (ముందుకు పోబోవ జవాన్ ఆపును).

జడ్జి;- శ్రీవల్లభా, ముందు నా ప్రశ్నలకు జవాబివ్వండి.

శ్రీ:- చిత్తం.

జడ్జి;- మిమ్ము పొడిచినవారెవరో ఏమైనా చెప్పగలరా ?

శ్రీ:- ప్రభూ! నాతమ్ముడుమాత్రం కాదు. ఈ మనిముచ్చులే కావచ్చు

జడ్జి:- ఆ పొడిచినమనిషి స్త్రీయా, పురుషుడా ?

శ్రీ:- స్త్రీమాత్రం కాదు, పురుషుడే.

జడ్జి:- మీరు నిద్రపోవుచుండగా పొడిచాడా ?

శ్రీ;- అప్పుడే కన్ను మూశాను. మనిషి అలికిడికాగానే కన్నులు తెరచిననిమిషంలోనే ప్రమోద్ అని నేను కేకవేయటం, నన్ను బాకుతో పొడవటం ఓకేసారి జరిగింది.

జడ్జి:- నీ తమ్మునితో నీ కేమైన విరోధ ముందా ?

శ్రీ:- రామరామ, యీ జన్మలో అట్టెన్నటికి కాజాలదు.

జడ్జి:- ఈ విషయంలో మీ కెవరిపైననైనా అనుమానం వున్నదా ?

శ్రీ;- అయ్యా, యీ విషయమై నేను కొంత మనవిచేసుకోవలసి యున్నది.

జడ్జి;- మంచిది. చెప్పండి టూకీగా.

శ్రీ:- అయ్యా, నా తమ్ముడు నా కిష్టంలేని ఒక పిల్లతో కాపురం సాగించాడు మద్రాసులో.- దానిపై నేను దుఃఖిస్తూవుంటే, యీ దొంగగురువు నన్ను ఓదార్చినట్లు జేసి, ఏవిధంగా

నైనా ఆ పిల్లను వదల్చి నా తమ్ముని నా కొప్పగిస్తా నని వెళ్ళి వాళ్ళిద్దరిని చెరొక తెన్నూ జేసి, ఆ పిల్లను చెరపడుతూవుంటే యీ డాక్టరుగారది చూచి ఆ అమ్మాయిని వాళ్ల బారినుండి తప్పించి రక్షించారట. విరాగియై దేశాలమీద పోతూవున్న నా తమ్ముని వెదకి తెచ్చాను. నా శాయాసంగా వుంది. తక్కినవిషయమంతా డాక్టరుగారు విన్నవిస్తారు.

ప్ర:- ఆఁ మోసం. నా కల్యాణేది? (పోబోవ జవాన్ ఆపును)

జడ్జి:- డాక్టర్, తర్వాతవిషయ మేమిటో చెప్పగలరా?

డాక్ట:-యస్. యువర్ ఆనర్. నేను మద్రాసుకు కారులో వస్తూవుండగా, అడవిలో ఒకచోట స్త్రీకంఠధ్వని పెద్దగా వినపడటంవల్ల కారాపి ఆ చోటికి వెళ్ళి చూతునుకదా, ఒక అమ్మాయిని యీ దుర్మార్గులు లాగుతూవున్నారు. వెంటనే నేను పిస్టల్ భయం చూపి ఆవిడను వదలించి ఆవిడ చెప్పిన నంబరింటికి తీసుకువెళ్ళేసరికి యింటికి తాళం వడివుండటంచేత ఆమెభర్త యైన యీ ప్రమోదకుమారుని వెదకిస్తా నని హామీయిచ్చి నా పిల్లలతో పాటు యింట్లో వుంచుకొని హాస్పిటలులో నర్సుగా పనిచేయిస్తున్నాను. ఆ అమ్మాయితమ్ముని కూడ యీ విధవలే ఆగంజేశారట. నిన్ననే బిచ్చమెత్తుకుంటూ హాస్పిటలుముందుగా వెళ్లుతూవుంటే పట్టుకున్నాం. ఇదీ విషయం.

జడ్జి:- శర్మా, మీయిద్దరా అమ్మాయిని చెరపట్టింది నిజమా?

శర్మ:- నిజం ప్రభూ! ఈ మాయకాడు మమ్ములను పురికొల్పి యీ విధంగా నాశనం జేశాడు.

జడ్జి:- ఏమి శాస్త్రీ, అంతేనా?

శాస్త్రి:-నిజమేనండి. జమీందార్ యిల్లు దోచుకుందామని యీ మాయగుడే ఆయనను పొడిచాడు.

జడ్జి:- డాక్టర్, ఆ అమ్మాయిని పిలిపిస్తారా?

డాక్ట:-యస్ సార్. (ప్యూనుకు సైగచేయగా కల్యాణి, మాధవులు

ప్రవేశింతురు ఇంతలో స్వామి చల్లగా జారుతుంటే భటుడు నెట్టును.)

జడ్జి:- (కల్యాణిని చూపుతూ) ప్రమోద్, నిన్ను విడుదలచేయుటయే కాక, అదిగో నీ కల్యాణినికూడ నీ కప్పజెప్పాను. (నవ్వుతూ) నా ఫ్రూచే తీరింది. ఇక నీ యిష్టం. ముందుమాత్రం యిలాంటి మహానుభావులవలలో చిక్కబోకు.

(కల్యాణి ప్రమోద్ కలుసుకొందురు. కల్యాణి ప్రమోద్ కాళ్ళ పడబోగా, ప్రమోద్ లేపును.)

కల్యా:-నన్ను క్షమించరా......నావల్లనే మీ కిన్ని కష్టాలు.

ప్ర:- ......అంతా దేవుని దయ.

జడ్జి:- కాంతంగారూ, వీరంతా చెప్పింది నిజమేనా?

కాం:- (ఏడుస్తూ) అయ్యా, నేను మహాపాతకిని. ధర్మమూర్తి అయిన నా భర్తను పొడిచింది యీ మాయలమారే. దానికి కారణంమాత్రం నేనే అని చెప్పకతప్పదు. నా మరది నిర్దోషి. మాపై మహాభక్తిశ్రద్ధలు గల శాంతమూర్తి. నేనీ మాయల మారివలలో జిక్కి పవిత్రప్రేమస్వరూపు లైన దంపతులకు వియోగం కలిగించే అవకాశ మిచ్చాను. నాలాటివాళ్ళ బ్రతుకు భూదేవి కెంతైనా భారం. ఇక నే నొక నిమిషంకూడ లోకానికి ముఖం చూపెట్టలేను. మీఅందరిక్షమాపణ కోరుతున్నాను. ఇక భగవంతునియొద్ద క్షమాపణ కోరవలసియున్నది. (బాకుతో పొడుచుకొనును)

(ప్రమోద్ కల్యాణి సమీపించబోగా శ్రీవల్లభుడు వారించును)

శ్రీ:- (ప్రమోద్‌నువారించి) ప్రమోద్, ఆ పరమభ్రష్టకోసం విచారపడడం, మన అభిమానగౌరవాల కెంతైనా కళంకం. చిరకాలంనుండి పరితపిస్తూవున్న నా హృదయాన్ని అల్లుకొన్న ఆశాలతలు యిప్పటికి పుష్పించాయి. నిన్ను సతీసహితంగా చూడడమే నా కానందం. ఇక నాకీ విశ్వమానవలోకంతో ఏమీ పని లేదు. ఆ పరమాత్మని పాదరేణువు నైపోవడమే

యిక నా జీవితపరమావధి. నీ బాధ్యతలను నీవు గ్రహించి చిత్తసంస్కారం కలిగి వంశాన్ని వుద్ధరించుటయే ముందు నాత్మకు శాంతిప్రదం.

ప్ర;- అన్నయ్యా, యిప్పుడే యింత భారం నాపై వేయడం...... !

శ్రీ:- అబ్బాయీ, నన్నేవిధంగా ఆటంకపరచినా అది నాకు దుఃఖదాయకమే అవుతుంది.

డాక్ట;- ప్రమోద్, చివికిపోయిన నీ అన్నగారి హృదయానికి భక్తిజ్ఞాన వైరాగ్యాలే సుఖదాయకములు. కాబట్టి నీవేమీ ఆటంక పరచవద్దు. శ్రీవల్లభా “శరీరమాద్యం ఖలు ధర్మసాధనం” కావున నీకు పూర్తిగా శరీరస్వస్థత కల్గిందాకా మీతమ్ముని యొద్దనే వుండండి. తర్వాత మీ యిష్టం.

శ్రీ;-అట్లాగే, మీ యిష్టానుసారమే కానివ్వండి.

డాక్ట:-(కల్యాణిచేతిని ప్రమోద్ చేతులో పెట్టి) ప్రమోద్, పరమ సాధ్వియైన నా బిడ్డను నీకర్పిస్తున్నాను. అంతా నీదే భారం. ఈ కల్యాణి నీకు నీడగా చరించి నీ జీవితాన్ని కల్యాణప్రదం చేస్తుందని ఆశిస్తున్నాను. (జడ్జియొద్ద ఆజ్ఞ తీసికొని వెళ్లును)

జడ్జి;- (చేతిలో అవధాని, శర్మ, శాస్త్రిని చూపి, పూర్తిగాతో) ఈ మాయముచ్చుల గడ్డములను మీసములను లాగివేయుము. ఈ మాయగురువునకు ద్వీపాంతరవాసశిక్ష, తక్కిన యిద్దరు శిష్యులకు మూడు మూడు సంవత్సరాల కఠినశిక్ష విధింపబడ్డది.

(అనగానే ముగ్గురిని పోలీసు జైలుకు తీసుకవెళ్లును.)

మా;- (స్వామి జైలుకు పోవుచుండగా) స్వామీజీ, యిప్పటికైనా నా బంతు లిస్తారా? (నవ్వెదరు)

(తెర వాలును)

స్ట్రీటు (ముగ్గురు మోసకాళ్ళను వీథిగుండా పోలీసు
జైలుకు తీసుకుపోవుచుండగా)

స్వా:-

సీ. పెద్దల శ్రీసూక్తి యెసను సానులరక్తి
 వ్రేలయు వ్రాసెడు ధర్మపురుషులారా!
పైని జందెపుపోఁగు బ్రహ్మ బ్రాంగిపేరఁ
 బూజలు సల్పెడు పూజ్యులార!
సభ నుపన్యాసాలఁ జంకక దొంగప్రోనోట్ల
 సామర్థ్యమును జాటు సదయులార!
తనవారి నంటక తదితరులను సోఁక
 గూడి మాడెడు బుద్ధికుశలులార!

తే. గీ. మాపిషిఫలములఁ గన్నోరి మూసి మెసవ
మిత్రి కేళిగాక యుండని యట్టింగు
అడిలోఁ బాపపంటలు హోమ నిచ్చి
యంతమున శోకమునఁ దేల్చు నార్యులార! (నిష్క్రమణ)

శ్రీవల్లభుఁడు ప్రవేశించి)

సీ. ఈ రకువలా దేహ కోమలాంగుఁ
 జచ్చుకూళిల పాదఁ గట్టకుంద్రుగాక!
కొంగజపా శ్వేయు దొంగసాములుండె
 లపడ్డ సియూవ మానుగాక!
సైతల్లి కంఠోయిపెలాల నురలించు
 అంటుజాడ్యము మొదలంటుగాక,
అస్త్రక మగు మనీషాస్త్రేయసంపద
 నుత్తరింప్నపు ద్రాగుడుడుగుగాక,

తే. గీ. కుః ములకు గాక సుగుణసికుంజనులకు
నగ్రతాంబూలమొందర మబ్బుగాక,
పరుల గ్ఘానుషంగసంప్రాప్తి వీడి
భారతము పూర్వవిఖ్యాతి బడయుగాక. (నిష్క్రమణ)

(కల్యాణి ప్రమోదుల ప్రవేశం)

కల్యాణి


గీ. మంజులతరధర్మశీతలమారుతములఁ
జెలఁగు భారతసాధ్వులఁ జేఱుచునట్టి
దుండగీళ్ళ కుచేష్టలఁ ధూత్కరించు
కలకు టుద్యమంబుల భువి నెఱపుడయ్య.

ప్రమోద్

సీ. పొట్ట మాడిచి నశికట్టు బిగించి పె
దలపొట్టఁ బూజించు ధార్మికుండు
తెలియకే వేదచోదితధర్మముల నెల్ల
నడుగద్రొక్కఁ జాటు బడుగుతేకు
రాలగుట్టల నేని జాలిచూపుల చేతఁ
బాలవెల్లిగఁ జేయఁజాలు జోగి
సర్వంసహాదేవి సహజసద్గుణములఁ
నుగ్గుపాల్గా గ్రోలు యోగ్యశాలి

తే. గీ. యైన యాదిమాంధ్రుని నంటరానితనము
కప్పనముసేయు భ్రాతృద్రోహానలమున
నెవ్వఁడో మాడిపోవక తప్ప దింక
జీర్ణదశ నున్న యాంధ్రదేశీయులార,

సంపూర్ణం



వెలువడనున్నది ! త్వరలో ! వెలువడనున్నది !

నే వ్రాసిన మరొక క్రొత్త చారిత్రక నాటకము.

విక్రమసింహ

నెల్లూరు రాష్ట్రమున బాలమనుమసిద్ధిరాజు, తిక్కనామాత్యుని పరి
పాలనమునాటి విషాదగాథ

"రాజా విచ్చని మొగ్గ మంత్రి ముదిమైరాలంగనున్నట్టి
నిర్వ్యాజుండైన రవిప్రభావుడు''

ఇక రాజోద్యోగుల దుండగముల కేమికొదువ? కాని కాకతీయ గణపతి సార్వభౌముని పాలనమున నట్టి అరాజకమున కాస్కారముండునా?

అదిగాక,


చాకిణీదేవి, పెంచయ్యలవంటి ప్రభుభక్తి పరాయణులు, దేశసేవా ధురంధరులునగు వీరదంపతులుండగా,

"భారతవర్ష మంతటను భాగ్యములన్ వెదజల్లినట్టి యీ దు
ర్వార పరాక్రమంబులను రావిడి పెట్టినయాంధ్ర ...
పారమునందు మేటిమణియౌ మన విక్రమసింహభూమి ...
దారయ స్వామివంచకుల కాస్పదమౌట సహించిచూతురే!"

గ్రంథకర్త.

కళాప్రపూర్ణ, శతావధాని, బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు,
కవిసామ్రాట్ బ్రహ్మశ్రీ విశ్వనాథ సత్యనారాయణ, ఎం. ఏ. గారు,
ప్రశంసాపత్రముల నొసంగిరి.

S V S. Press,
Bezwada.



దొరకుచోట్లు—

డాక్టర్ జి. మురహరిరెడ్డి
సూర్యాపేట, నల్లగొండ జిల్లా, (నైజాం)

కురుకూరు సుబ్బారావు, అండ్ సన్స్,
బుక్ సెల్లర్స్, బెజవాడ.
